ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -130 పేజీలు - 08 వెల - 04/- మంగళవారం 25 ఫిబ్రవరి 2025

## ఎంఎల్ఏ కోటా ఎంఎల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

ఏపీ తెలంగాణల్లో వచ్చే నెలలో ఖాళీ కానున్న 10 ఎమ్మెల్సీ స్థానాలు

ఏపీలో 5, తెలంగాణలో 5 స్థానాలకు మార్చి 3న నోటిఫికేషన్ విడుదల

మార్చి 20న ఎన్నికలు... అదే రోజున లెక్కింపు



2లో

## 2047 స్వర్ణాంధ్ర కల సాకారం...

### బడ్జెట్ సమావేశాల్లో ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం



- ఐటి నుంచి ఎఐ రివల్యూషన్ దిశగా అడుగులు
- రూ. 6.5 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం
- గత ఐదేళ్ల పాలనలో అన్నీ అధ్వాన్న పరిస్థితులు
- రాష్ట్రాన్ని గాడిలో పెట్టే ప్రయత్నాలు ముమ్మరం చేశాం
- విశాఖ సటీల్ ప్రైవేటీకరణను నిలువరించాం
- పెనషన్లను నాలుగువేలకు పెంచి ఠంచన్‌గా ఇస్తున్నాం
- సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు మేలు
- మధ్యలోనే నిష్క్రమించిన జగన్,వైకాపా సభ్యులు



2లో

## భారత్ మాటలే కాదు.. చేతల్లో చూపిస్తున్నాం

వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న దేశం

ప్రపంచ బ్యాంక్ వ్యాఖ్యలను గుర్తు చేసిన ప్రధాని

గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్‌లో ప్రధాని మోడీ



భోపాల్,ఫిబ్రవరి 24, ఆంధ్ర ప్రగతి : భారత్ మాటలకే పరిమితం కావడం లేదని, చేతల్లోను చూపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. భారత్ ఆర్థికరంగంలో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా కొనసాగుతోందని ప్రపంచ బ్యాంకు చెప్పిందని గుర్తుచేశారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లోమిగతాది 2లో...

## రెస్క్యూ కోసం 'ర్యాట్ మైనర్స్'

ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో కొనసాగుతున్న సహాయక చర్యలు.

డ్రోన్లు, ఎండోస్కోపిక్ కెమెరాలు, తో సొరంగంలోకి వెళ్లిన రెస్క్యూ సిబ్బంది

సొరంగంలో నిలిచిన బురద, నీళ్లను తొలగించే ప్రయత్నం

ఢిల్లీ నుండి వచ్చిన ర్యాట్ మైనర్స్



ఫిబ్రవరి 24, ఆంధ్ర ప్రగతి : ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈరోజు మధ్యాహ్నం డ్రోన్లు, ఎండోస్కోపిక్ కెమెరాలు, వాకీటాకీ వంటి సిగ్నల్ పరికరాలతో సహాయక సిబ్బంది సొరంగం లోనికి వెళ్లింది. సొరంగంలో సుమారు 200 మీటర్ల మేర బురద పేరుకుపోయింది. బురదతో పాటు నీళ్లు నిలిచి ఉండటంతో బృందాలు ముందుకు వెళ్లలేకపోతున్నాయి.మిగతాది 2లో...

## ఫైబర్ నెట్ చైర్మన్ పదవికి జీవీ రెడ్డి రాజీనామా...



ఆమోదించిన చంద్రబాబు ప్రభుత్వం

ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామం

ఫైబర్ నెట్ వివాదంపై నివేదిక చంద్రబాబు వద్దకు చేరిక

వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తున్నానన్న జీవీ రెడ్డి

టీడీపీ కూడా రాజీనామా

అటు, ఫైబర్ నెట్ ఎండీ దినేశ్ కుమార్ బదిలీ

2లో

## మాకు ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సిందే

: అసెంబ్లీ నుంచి వాకౌట్ చేసిన తర్వాత మీడియాతో బొత్స

ప్రజల గొంతుకను వినిపించేది ప్రతిపక్షమేనన్న బొత్స


రైతు సమస్యలపై ప్రభుత్వం నుంచి స్పందన లేదని విమర్శ

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాక్షేత్రంలోకి వెళతామని వ్యాఖ్య

2లో



## రాష్ట్ర గవర్నర్ కి స్వాగతం పలికిన నంద్యాల జిల్లా ఇన్చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్



నంద్యాల క్రైం,ఫిబ్రవరి 24, ఆంధ్ర ప్రగతి : జిల్లా పరిధిలోని శ్రీశైలంలో జరుగుచున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ శ్రీశైల భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి వారిని దర్శించుకునేందుకు విచ్చేశారు. శ్రీశైలం సున్నిపెంట హెలిప్యాడ్ నందు రాష్ట్ర గవర్నర్ కి జిల్లా ఎస్పీ పుష్పగుచ్ఛంతో

## పీఎం కిసాన్ నిధులు విడుదల చేసిన ప్రధాని



అమరావతి ఫిబ్రవరి 24, ఆంధ్ర ప్రగతి : ఒక్కో రైతుకు పెట్టుబడి సాయం కింద ఏడాదికి రూ.6 వేలు రైతులకు పెట్టుబడి సాయం కింద కేంద్ర ప్రభుత్వం అందించే పీఎం-కిసాన్ నిధులు సోమవారం జమ అయ్యాయి. పీఎం కిసాన్ యోజన కింద 19వ విడత నిధులను ఈరోజు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విడుదల చేశారు. బీహార్‌లోని భాగల్‌పూర్‌లో జరిగిన కార్యక్రమంలో భాగంగా రూ.22 వేల కోట్లకు పైగా నిధులను విడుదల చేశారు. ఈ నిధులతో 9.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. పీఎం కిసాన్ పథకం కింద ఒక్కో విడత రూ.2 వేల చొప్పున ఏడాదికి మూడు విడతలు మొత్తం రూ.6 వేలు రైతుల ఖాతాల్లో జమ అవుతాయి.

## ఫిక్స్ అయిపోండి...

### ఈ ఐదేళ్లలో మీకు ప్రతిపక్ష హోదా రాదు

: వైసీపీపై పవన్ ఘాటు వ్యాఖ్యలు

జనసేనకు వచ్చినన్ని సీట్లు కూడా వైసీపీకి రాలేదని పవన్ ఎద్దేవా

ప్రతిపక్ష హోదాను ప్రజలు ఇస్తారని వ్యాఖ్య

రాష్ట్రంలో రెండో అతిపెద్ద పార్టీ జనసేన అన్న పవన్



అమరావతిఫిబ్రవరి 24, ఆంధ్ర ప్రగతి : వైసీపీని ప్రతిపక్షంగా గుర్తించాలంటూ ఏపీ బడ్జెట్ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగం సమయంలో వైసీపీ సభ్యులు నినాదాలు చేసిన సంగతి తెలిసిందే.మిగతాది 2లో...

# 2047 స్వర్ణాంధ్ర కల సాకారం



అమరావతి ఫిబ్రవరి 24, ఆంధ్ర ప్రగతి :


సంక్షేమం, అభివృద్ధి సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని ఏపి గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ ఉభయసభలను ఉద్దేశించి అన్నారు. 2047 నాటికి స్వర్ణాంధ్ర కల సాకారం దిశగా అడుగులు వేస్తున్నట్టు చెప్పారు. 'పెన్షన్లు రూ. 4 వేలకు పెంచాం. ఏడాదికి రూ. 3 సిలిండర్లు ఫ్రీగా ఇస్తున్నాం. పోలవరంను పట్టాలెక్కించాం. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగింది. ఐటీ నుంచి ఏఐ రివల్యూషన్ దిశగా అడుగులు వేస్తున్నాం. ప్రజలు కోరిక మేరకు కూటమి ప్రభుత్వం ఏర్పాటైంది. గత ఐదేళ్లలో రాష్ట్రం అనేక ఇబ్బందులకు గురైంది. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం ఎంతో నష్టపోయింది. మా ప్రభుత్వం వచ్చాక తలసరి ఆదాయం పెరిగింది. రూ. 6.5 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం. సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు మేలు చేస్తున్నాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం' అని గవర్నర్ తెలిపారు. సోమవారం ఉదయం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ జస్టిస్ నజీర్ ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..అన్న క్యాంటీన్లతో పేదల ఆకలి తీరిస్తున్నామని.. విద్య, వైద్య రంగాల్లో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించమని గవర్నర్ అన్నారు. 2029 నాటికి ప్రతి పేద కుటుంబానికి ఇల్లు సమకూరేలా చూస్తామన్నారు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి ప్రోత్సాహిస్తున్నాం. పీఎం సూర్య ఘర్ యోజన కింద.. సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. మరోవైపు ఏపీ అసెంబ్లీ సమావేశాలు హాట్‌హాట్‌గానే ప్రారంభమయ్యాయి. గవర్నర్ ప్రసంగంపై నిరసనలకు దిగారు వైసీపీ సభ్యులు. తమకు అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటూ వైసీపీ డిమాండ్ చేసింది. వైసీపీ అధినేత జగన్ సహా అందరూ గవర్నర్ ప్రసంగానికి నిరసన తెలిపారు. కొద్దిసేపు నినాదాలు చేసిన అనంతరం సభ్యులంతా వాకౌట్ చేశారు. ఎన్నికల్లో ప్రజలు మా ప్రభుత్వానికి తిరుగులేని మెజారిటీ ఇచ్చారు. ప్రజల కోరిక మేరకు కూటమి ప్రభుత్వం ఏర్పాటైంది. గత ఐదేళ్లలో రాష్ట్రం అనేక ఇబ్బందులకు గురైంది. గత ప్రభుత్వ పాలనతో రాష్ట్రం ఎంతో నష్టపోయింది. సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు మేలు చేస్తున్నాం. అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం. మెగా డీఎస్సీ దస్త్రంపై సంతకం చేశాం. అన్న క్యాంటీన్‌లు తెచ్చి పేదవాళ్ల ఆకలి తీరుస్తున్నాం.కూటమి వచ్చాక రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నాం. మా ప్రభుత్వం వచ్చాక తలసరి ఆదాయం పెరిగింది. అవకాశాలిస్తే ప్రతి ఒక్కరూ మెరుగైన సేవలు అందిస్తారని నమ్ముతున్నాం. ప్రతి నెలా ఒకటో తేదీనే ఇంటికి వెళ్లి పింఛన్లు అందిస్తున్నాం. పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తున్నాం. విద్య, వైద్యం, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాం. 2047 నాటికి స్వర్ణాంధ్ర కలను సాకారం చేస్తాం. బీసీ వర్గాలు సమాజానికి వెన్నెముక. వారికోసం ప్రత్యేక కార్యక్రమాలు. స్థానిక సంస్థలు, నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు అనేక పథకాలు ప్రవేశపెట్టాం. అర్హులైన అందరికీ సొంతిల్లు ఉండాలనేదే మా ఆకాంక్ష అని తెలిపారు. గవర్నర్ ప్రసంగిస్తూ కందుకూరి వ్యాఖ్యలను ప్రస్తావించారు. ప్రతి వ్యక్తిలో ప్రతిభ ఉంటుంది. అవకాశమిస్తే బయటకు వస్తుంది. సమాజ అభివృద్ధికి సంక్షేమం, అభివృద్ధి కలిసి కట్టుగా వెళ్లాలి. మా ప్రభుత్వం గత ఎనిమిది నెలల్లోనే గణనీయమైన పురోగతి సాధించింది. 22 కొత్త విధానాల ద్వారా సుస్థిర



వృద్ధికి బాటలు వేశాం. పోలవరం, అమరావతి మళ్లీ పట్టాలెక్కించాం. విశాఖ ఉక్కు పరిరక్షణ, రైల్వే జోన్ ఏర్పాటు హామీలు నెరవేర్చాం. గూగుల్, ఆర్సెలర్ మిట్టల్, టాటా పవర్, గ్రీన్ కో గ్రూప్, బీపీసీఎల్, టీసీఎస్ కంపెనీలకు ఆకర్షించాం. ఇన్వెస్టర్లు ఇప్పటి వరకు రూ. 6.5 లక్షల కోట్ల పెట్టబడులు పెట్టారు. ఆయా పెట్టుబడుల ద్వారా 4 లక్షల మందికి ఉపాధి అవకాశాలు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ రూ. 16 లక్షల కోట్లకు విస్తరించింది. తలసరి ఆదాయం కూడా రూ. 2.68 లక్షలకు పెరిగింది. రాష్ట్రంలో ఐటీ విప్లవానికి సీఎం శ్రీకారం చుట్టాం. అమెరికాలోని ప్రవాస తెలుగువాళ్ల తలసరి ఆదాయం ఎక్కువ. ప్రస్తుతం ఏపీ మరో విప్లవానికి నాయకత్వం వహిస్తోంది. పరిపాలన, పరిశ్రమలు, ఆర్థిక వృద్ధిలో ఏఐను వినియోగిస్తున్నాం. పీపుల్ ఫస్ట్ విధానంతో స్వర్ణాంధ్ర సాధనకు సమగ్ర రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేశాం. దేశంలోనే తొలిసారిగా మెగా పేరెంట్ – టీచర్ మీటింగ్ నిర్వహించాం. తల్లులకు చేయూత నిస్తూ 'తల్లికి వందనం' అమలు చేయబోతున్నామని గవర్నర్ వెల్లడించారు. సమావేశాలు ప్రారంభమైన 11 నిమిషాలకే ఇక చాల్లే పోదం పదండి అన్నట్లు వైకాపా సభ్యులతో కలిసి జగన్ బయటకు వచ్చేశారు. గవర్నర్ ప్రసంగం సాగుతుండగా సభలో గందరగోళం సృష్టించేందుకు వైసీపీ సభ్యులు యత్నించారు.

# మాకు ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సిందే

**: అసెంబ్లీ నుంచి వాకౌట్ చేసిన తర్వాత మీడియాతో బొత్స**



అమరావతి ఫిబ్రవరి 24, ఆంధ్ర ప్రగతి :ఏపీ బడ్జెట్ సమావేశాల నుంచి వైసీపీ వాకౌట్ చేసింది. గవర్నర్ ప్రసంగాన్ని బహిష్కరిస్తూ వైసీపీ అధినేత జగన్ సహా ఆ పార్టీ సభ్యులందరూ సభ నుంచి బయటకు వచ్చేశారు. అనంతరం జగన్ తన వాహనంలో అక్కడి నుంచి వెళ్లిపోగా... అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ... వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వాలని సభలో నినదించామని చెప్పారు. సభలో ఉన్నది రెండే పక్షాలని... ఒకటి అధికారపక్షమైన కూటమి, రెండోది ప్రతిపక్షమని చెప్పారు. ప్రజల గొంతుకను సభలో వినిపించేది ప్రతిపక్షమేనని, ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షానికి ఎంతో విలువ ఉంటుందని, అందుకే తమకు ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేస్తున్నామని చెప్పారు. రైతుల సమస్యలపై ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి సరైన స్పందన లేదని... కేంద్రంతో మాట్లాడుతున్నామని, సమస్యలను తీర్చేందుకు ప్రయత్నం చేస్తున్నామని మాత్రమే చెపుతున్నారని బొత్స విమర్శించారు. అందుకే ప్రజలు, రైతుల కష్టాలు చెప్పేందుకు తాము ప్రతిపక్ష హోదా అడుగుతున్నామని వివరించారు.

రైతుల సమస్యలపై పోరాడుతున్న తమపై కేసులు పెడుతున్నారని బొత్స మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు గడిచినా సూపర్ సిక్స్ హామీలపై ఎలాంటి చర్యలు లేవని విమర్శించారు. ప్రతిపక్ష హోదాపై ప్రభుత్వ స్పందన చూసిన తర్వాతే తమ తదుపరి చర్య ఉంటుందని చెప్పారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజాక్షేత్రంలోకి వెళతామని, ప్రభుత్వ చొక్కా పట్టుకుంటామని తెలిపారు.

# ఫిక్స్ అయిపోండి...

(మొదటి పేజీ తరువాయి)

దాదాపు 11 నిమిషాల పాటు గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకునే ప్రయత్నం చేసిన వైసీపీ సభ్యులు... ఆ తర్వాత సభ నుంచి వాకౌట్ చేశారు. వైసీపీ డిమాండ్ పై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు.ప్రతిపక్ష హోదా అనేది ముఖ్యమంత్రి, స్పీకర్ ఇస్తే తీసుకునేది కాదని... ఆ హోదాను ప్రజలు ఇస్తారని పవన్ చెప్పారు. వైసీపీకి ప్రజలు కేవలం 11 సీట్లను మాత్రమే ఇచ్చారని... రాష్ట్రంలో రెండో అతిపెద్ద పార్టీ జనసేన అని... జనసేనకు వచ్చినన్ని సీట్లు కూడా వైసీపీకి రాలేదని ఎద్దేవా చేశారు. వైసీపీకి ప్రతిపక్ష హోదా రాదని చెప్పారు. జనసేన కంటే ఒక్క సీటు ఎక్కువ వచ్చి ఉన్నా ప్రతిపక్ష హోదా ఇచ్చేవాళ్లమని తెలిపారు. ప్రతిపక్ష హోదా ఇవ్వకపోతే సభను అడ్డుకుంటామంటే కుదరదని పవన్ అన్నారు. సభకు వచ్చిన వెంటనే ఆందోళన చేయడం వైసీపీ దిగజారుడుతనానికి నిదర్శనమని విమర్శించారు. ఈ ఐదేళ్లలో మీకు ప్రతిపక్ష హోదా రాదు... ఫిక్స్ అయిపోండని అన్నారు. ప్రత్యేక హోదా ఇవ్వడానికి నిబంధనలు ఉన్నాయని అన్నారు. జ్వరంతో బాధపడుతున్నప్పటికీ అసెంబ్లీకి వచ్చిన గవర్నర్ రెండు గంటల సేపు ప్రసంగించారని... ఆయన ప్రసంగాన్ని అడ్డుకుకోవడానికి వైసీపీ యత్నించడం దారుణమని అన్నారు. వైసీపీ నేతలు హుందాగా వ్యవహరించడం నేర్చుకోవాలని చెప్పారు. ప్రజలు ఇచ్చిన 11 సీట్లను గౌరవించి సభకు రావాలని... మీకు వచ్చిన సీట్లకు అనుగుణంగా సభలో మాట్లాడేందుకు స్పీకర్ సమయాన్ని కేటాయిస్తారని అన్నారు.

# భారత్ మాటలే కాదు..చేతల్లో చూపిస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

జరుగుతోన్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో సోమవారం మాట్లాడిన ఆయన.. సదస్సులో పాల్గొన్న వారికి క్షమాపణలు తెలియజేశారు. తాను ఆలస్యంగా రావడానికి గల కారణాన్ని చెప్పారు. 10,12 తరగతి విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్నాయి. ఈ పరీక్ష ప్రారంభమయ్యే సమయం.. నేను రాజ్‌భవన్ నుంచి బయల్దేరే సమయం ఒకటే. అప్పుడు నేను వస్తే భద్రతా కారణాల దృష్ట్యా ట్రాఫిక్ జామ్ కావొచ్చు. దాంతో విద్యార్థులు ఇబ్బందిపడే అవకాశం ఉంది. అందుకే వారంతా పరీక్షా కేంద్రాలకు వెళ్లిన తర్వాత రాజ్‌భవన్ నుంచి బయల్దేరాలనుకున్నాను. దాంతో 15-20 నిమిషాలు ఆలస్యమైంది. ఇక్కడ మీకు అసౌకర్యం కలిగించినందుకు క్షమాపణలు కోరుతున్నానని మోదీ మాట్లాడారు. భారత ఆర్థిక వ్యవస్థపై ప్రపంచం ఆశాభావంతో ఉందని మోదీ అన్నారు. జనాభాపరంగా మధ్యప్రదేశ్ ఐదో అతిపెద్ద రాష్ట్రం. వ్యవసాయం, ఖనిజాల పరంగా ముందువరుసలో ఉంది. రెండు దశాబ్దాలుగా ఈ రాష్ట్రంలో ఎన్నో మార్పులు సంభవించాయి. ఇక్కడ భాజపా నేతృత్వంలోని ప్రభుత్వం సుపరిపాలనపై దృష్టిసారించింది. 20 సంవత్సరాలకు ముందు ఇక్కడికి రావాలంటే పెట్టుబడిదారులు ఆలోచించేవారు. కానీ ఇప్పుడు పెట్టుబడుల పరంగా ముందువరుసలో ఉంది. అలాగే సౌరశక్తిలో భారత్ సూపర్ పవర్‌గా మారిందని ఐక్యరాజ్యసమితికి చెందిన ఓ విభాగం కీర్తించింది. ఇతర దేశాలు మాటలతో ఆగిపోతుంటే.. భారత్ చెప్పింది చేసి చూపించిందని ఆ సంస్థే పేర్కొంది. ఈ వ్యాఖ్యలు పెట్టుబడిదారుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు. మంగళవారం కూడా ఈ సమ్మిట్ జరగనుంది. దీనికి 60 దేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, ఆయా దేశాల దౌత్యవేత్తలు పాల్గొన్నారు. భారత వ్యాపారరంగ ప్రముఖులు కుమార్ మంగళంబిర్లా, గౌతమ్ అదానీ, నాదిర్ గోద్రెజ్ తదితరులు హాజరయ్యారు.

# ఏపీలో 5, తెలంగాణలో 5 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు...

,అమరావతిఫిబ్రవరి 24, ఆంధ్ర ప్రగతి ::ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో త్వరలో మొత్తం 10 ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి. దాంతో, ఏపీలో ఐదు, తెలంగాణలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మేరకు నేడు షెడ్యూల్ విడుదలైంది. ఏపీలో ఐదుగురు ఎమ్మెల్సీల పదవీకాలం మార్చి 29తో ముగియనుంది. యనమల రామకృష్ణుడు, జంగా కృష్ణమూర్తి, డి.రామారావు, పి. అశోక్ బాబు, తిరుమలనాయుడు పదవీకాలం వచ్చే నెలతో ముగియనుంది. తెలంగాణలో సత్యవతి రాథోడ్, మహమూద్ అలీ, మీర్జా రియాజుల్ హసన్, శేరి సుభాష్ రెడ్డి, ఎగ్గె మల్లేశంల పదవీకాలం కూడా వచ్చే నెలతో ముగియనుంది. ఈ నేపథ్యంలో, ఆయా ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలకు మార్చి 3న నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. మార్చి 10 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. మార్చి 11న నామినేషన్ల పరిశీలన చేపడతారు. నామినేషన్ల ఉపసంహరణకు మార్చి 13 వరకు గడువు ఇచ్చారు. మార్చి 20న ఎన్నికలు నిర్వహించనున్నారు. ఓట్ల లెక్కింపు కూడా మార్చి 20న పోలింగ్ ముగిశాక సాయంత్రం 5 గంటల నుంచి చేపడతారు. కాగా, ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు.

# తొలి ప్రాధాన్యత ఓట్లతోనే

## కూటమి అభ్యర్థులు గెలవాలి: నారా లోకేశ్

**ఉండవల్లి నివాసంలో నారా లోకేశ్ సమీక్ష**

**ప్రచారానికి అతి తక్కువ సమయం ఉందని వెల్లడి**

**టెక్నాలజీ వాడుకుని ఓటరుకు చేరువ కావాలని సూచన**



అమరావతి ఫిబ్రవరి 24, ఆంధ్ర ప్రగతి :ఉభయ గోదావరి, కృష్ణా-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తొలి ప్రాధాన్యత ఓట్లతోనే కూటమి అభ్యర్థులు భారీ మెజారిటీతో ఘన విజయం సాధించాలని రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలపై పార్టీ సీనియర్ నేతలతో మంత్రి లోకేశ్ నేడు ఉండవల్లి నివాసంలో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రచారానికి అతి తక్కువ సమయం మాత్రమే ఉండటంతో టెక్నాలజీ వినియోగం ద్వారా ప్రతి ఓటరును అభ్యర్థించాలని అన్నారు. ఎన్నికల ముందు రోజు శివరాత్రి పండుగ నేపథ్యంలో ప్రతి ఓటరు పోలింగ్ బూత్ లకు వచ్చి ఓటు హక్కు వినియోగించుకునేలా ఇన్ చార్జి మంత్రులు, శాసనసభ్యులు బాధ్యత తీసుకోవాలన్నారు. ఎన్నికల రోజు పరిస్థితిని ఎప్పటికప్పుడు కేంద్ర కార్యాలయం నుంచి పర్యవేక్షించేందుకు వార్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కూటమి నాయకులంతా కలసికట్టుగా పార్టీ అభ్యర్థుల ఘన విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీలు భూమిరెడ్డి రాంభూపాల్ రెడ్డి, కంచర్ల శ్రీకాంత్, వేపాడ చిరంజీవి, జోనల్ కోఆర్డినేటర్లు సుజయకృష్ణ రంగారావు, ఎం.వి సత్యనారాయణ రాజు, దామచర్ల సత్య, మందలపు రవి తదితరులు పాల్గొన్నారు.

## వల్లభనేని వంశీపై ఆరోపణలు...

# సిట్ ఏర్పాటు

**వంశీ అక్రమాలకు పాల్పడ్డారంటున్న ప్రభుత్వం**

**వంశీ వల్ల ప్రభుత్వానికి రూ.195 కోట్ల నష్టం వాటిల్లిందంటున్న సర్కారు**

**నలుగురితో సిట్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు**

**జీవీజీ అశోక్ కుమార్ నేతృత్వంలో సిట్ నియామకం**

అమరావతి ఫిబ్రవరి 24, ఆంధ్ర ప్రగతి :

గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి మరిన్ని ఇబ్బందులు తప్పేలా లేవు. ఆయనపై వచ్చిన ఆరోపణలను విచారించేందుకు కూటమి ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. జీవీజీ అశోక్ కుమార్ నేతృత్వంలోని ఈ సిట్ లో నలుగురు సభ్యులు ఉంటారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వంశీ అక్రమాల వల్ల రూ.195 కోట్ల నష్టం వచ్చిందని ప్రభుత్వం చెబుతోంది. వంశీపై అక్రమ మైనింగ్, భూకబ్జా ఆరోపణలు ఉన్నాయి. గన్నవరం టీడీపీ ఆఫీసు కంప్యూటర్ ఆపరేటర్ సత్యవర్ధన్ కిడ్నాప్ వ్యవహారంలో వల్లభనేని వంశీని పోలీసులు అరెస్ట్ చేయడం తెలిసిందే. ఆయన ప్రస్తుతం విజయవాడ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. తాజాగా ఆయనను మూడు రోజుల పోలీస్ కస్టడీకి అప్పగిస్తూ విజయవాడ ఎస్సీ, ఎస్టీ న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది.

# ఫైబర్ నెట్ ఛైర్మన్ పదవికి జీవీ రెడ్డి రాజీనామా...

అమరావతి ఫిబ్రవరి 24, ఆంధ్ర ప్రగతి :

ఏపీ రాజకీయాల్లో నేడు కీలక పరిణామం చోటుచేసుకుంది. ఏపీ ఫైబర్ నెట్ ఛైర్మన్ పదవికి జీవీ రెడ్డి రాజీనామా చేశారు. దాంతోపాటే టీడీపీ ప్రాథమిక సభ్యత్వానికి, పార్టీ జాతీయ అధికార ప్రతినిధి హోదాకు కూడా రాజీనామా చేశారు. ఈ మేరకు సీఎం చంద్రబాబుకు రాజీనామా లేఖను పంపారు. ఫైబర్ నెట్ ఛైర్మన్ పదవికి జీవీ రెడ్డి చేసిన రాజీనామాను కూటమి ప్రభుత్వం ఆమోదించింది. మరోవైపు ఫైబర్ నెట్ లో వివాదంపై నివేదిక సీఎం వద్దకు చేరింది. ఫైబర్ నెట్ ఎండి దినేశ్ కుమార్ ను బదిలీ చేస్తూ సీఎం నిర్ణయం తీసుకున్నారు. దినేశ్ కుమార్ కు సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ)కి రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. ఈ రెండు చర్యల ద్వారా... అటు పార్టీలో అయినా, ఇటు ప్రభుత్వంలో అయినా క్రమశిక్షణకు ప్రాధాన్యం అనే బలమైన సంకేతాలను పంపించినట్టయింది.

# రెస్క్యూ కోసం 'ర్యాట్ మైనర్స్'

సొరంగంలో విరిగిన భాగాలు, బురదను బయటకు తీసుకువచ్చేందుకు సహాయక సిబ్బంది ప్రయత్నాలు చేస్తోంది.2023లో ఉత్తరాఖండ్‌లో జరిగిన ప్రమాదంలో మద్రాస్ ఐఐటీ నిపుణుల బృందం 34 మందిని రక్షించింది. అత్యాధునిక టెక్నాలజీని కలిగిన ఆక్వా ఐ, ఫ్లెక్సీ ప్రోబ్ పరికరాలతో మద్రాస్ ఐఐటీ నిపుణులు సహాయక చర్యలు చేపడతారు. విశాఖకు చెందిన నేవీ బృందం కూడా రంగంలోకి దిగింది.మరోవైపు, ఉత్తర కాశీలో సిల్క్ యారా టన్నెల్‌లో చిక్కుకున్న 41 మందిని రక్షించిన స్పెషలిస్టులు ఎస్ఎల్‌బీసీకి చేరుకున్నారు. ఇందులో మొత్తం 12 మంది ఉన్నారు. వీరిని 'ర్యాట్ మైనర్స్' అని పిలుస్తారు. ఇందులో ఆరుగురు ఎస్ఎల్‌బీసీకి చేరుకున్నారు. మరో ఆరుగురు ఢిల్లీ నుండి వస్తున్నారు. 'ర్యాట్ మైనర్' ఖురేషి మాట్లాడుతూ, తాము ఢిల్లీ నుండి వచ్చామని తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ తమను పిలిపించాడని తెలిపారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం వివరాలు తమకు పూర్తిగా తెలియవని వెల్లడించారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను అనుసరించాలని తమకు సూచనలు అందాయని తెలిపారు.

# మంత్రి ఫారుక్ నంద్యాల టిడ్కో గృహాల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించాలి




**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 24:** నంద్యాల మంత్రి ఫారుక్ నంద్యాలలో ఉన్న పదివేల టిడ్కో గృహాల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తా వించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగ నాయుడు నంద్యాల సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో తెలియజేశారు. విలేకరుల సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి సోమన్న ఏఐటియుసి పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు పాల్గొన్నారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ నంద్యాలలో అయ్యలూరు మెట్ట ఎస్ ఆర్ వి సి. వైయస్సార్ నగర్ లో దాదాపు పదివేల టిడ్కో గృహాలు 2019లో టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నిర్మాణం మొదలు పెట్టి 75% పూర్తిచేసి అధికారం కోల్పోయింది తరువాత వైయస్సార్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆ 75% పూర్తి చేసి పేద ప్రజలకు అందివ్వడంలో ఘోరంగా విఫలం అయిందని అన్నారు. మరలా ఇప్పుడు టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగింది నంద్యాలలో ఫారుక్ ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయినారు ఇప్పటికైనా నంద్యాలలో ఉన్న పదివేల టిడ్కో గృహాల మౌలిక వసతుల కల్పనకు రేపు జరగబోయే అసెంబ్లీ సమావేశాలలో చర్చించి నిధులు కేటాయించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకు పోవాలని అన్నారు. ఎందుకంటే నంద్యాల పట్టణంలో ఇల్లు లేని నిరుపేదలు ఒకే ఇంట్లో రెండు మూడు కుటుంబాలు జీవిస్తూ దుర్భర జీవితాలు గడుపుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నంద్యాల పట్టణంలో ఉన్న పదివేల టిడ్కో గృహాలలో మౌలిక వసతులు కల్పించి లబ్ధిదారులకు అందివ్వాలని అన్నారు.

# క్రిస్టియన్ల స్వయం ఉపాధికి రాయితీతో కూడిన రుణాలు..!

**-రూ. 2.43కోట్లు రాయితీ విడుదల చేసిన ప్రభుత్వం.**

**-మైనార్టీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యం.**

**-రాష్ట్ర న్యాయ,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.**



ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 24:
రాష్ట్రంలో క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అర్హత కలిగిన లబ్ధిదారులకు అమలు చేస్తున్న స్వయం ఉపాధి పథకాలకు రుణ రాయితీ కింద రూ. 2.43 కోట్లు మొత్తాన్ని ప్రభుత్వం విడుదల చేసిందని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సోమవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. 2024-2025 కు ఆర్థిక సంవత్సరానికి గాను క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రూ.4.86 కోట్లు తో స్వయం ఉపాధి ప్రణాళిక అమలు జేయడానికి నిర్ణయించడం జరిగిందన్నారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.2.43 కోట్లు రాయితీ కింద ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మిగతా రూ.2.43 కోట్లు బ్యాంకుల ద్వారా రుణ రూపంలో పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చడమే లక్ష్యంగా సంక్షేమ, అభివృద్ధి ప్రణాళిక అమలు చేయడం జరుగుతుందని మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు

## ప్యాపిలి మండలం గుడిపాడు గ్రామంలో

# మాజీ మంత్రి బుగ్గన పర్యటన





ఆంధ్ర ప్రగతి ప్యాపిలి ఫిబ్రవరి 24: గుడిపాడు గ్రామ పర్యటనకు వెళ్లిన మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి కి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు.గ్రామ చెరువుకు ఏర్పాటు చేస్తున్న పైప్ లైన్ ను దొంగలు ఎత్తుకెళ్ళిన కూటమి ప్రభుత్వ నాయకులు ఏమి పట్టనట్లు ఉండడం భాదకరంగా ఉందని,గడచిన ఆరు నెలల్లో మిగిలిన పైప్ లైన్ పనులు పూర్తి చేసింటే ఈరోజు చెరువుకు నీరు అందివుండేదని,గత వైసిపి ప్రభుత్వం లో నియోజకవర్గంలో ఆసుపత్రులు,పాఠశాల భవనాలు పూర్తి చేశామని కేవలం వాటికి సంబందించిన బెడ్ షిట్లు,ఫర్నిచర్ ను సిద్ధం చేయలేక పోతున్నారని,గత ప్రభుత్వంలోనే దేవాలయాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసినప్పటికి పనులు గాలికి వదిలేశారనీ,ఇప్పటికైనా కూటమి ప్రభుత్వ నాయకులు కళ్ళు తెరచి శ్రీశైలం జలాశయంలో నీరు తగ్గేలోపు రాబోయే పది రోజుల్లో పనులు పూర్తి చేయించి చెరువుకు నీరు అందేలా చూడాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు మెట్టుపల్లి వెంకటేశ్వర్ రెడ్డి బోరెడ్డి పుల్లారెడ్డి , బోరెడ్డి రాము, శివరామిరెడ్డి గారు లాయర్ నాగభూషణ్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## -మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ( ఏఐటీయూసీ)



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 24:
ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు దశల వారి ఆందోళనలో భాగంగా నంద్యాల మున్సిపల్ కార్యాలయం దగ్గర కార్మికులతో ధర్నా నిర్వహించి అనంతరం మున్సిపల్ అధికారి ఎస్ ఎస్ మురళి కి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కె ప్రసాద్ ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు మున్సిపల్ పారిశుద్ధ కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు రంజిత్ ప్రతాప్ ఓబులేసు శివరాముడు మస్తాన్ మద్దయ్య పర్మినెంట్ వర్కర్స్ యూనియన్ నాయకులు కోటయ్య వరదరాజు బాలాజీ తెలిపారు.

అనంతరం ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కే ప్రసాద్ ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు మాట్లాడుతూ.. మున్సిపల్ ఉద్యోగ కార్మికుల వేతనాల చెల్లింపు పనుల అప్పగింత నిర్వహణ సాంఘిక భద్రత మున్సిపల్ శాఖకు పూర్తి బాధ్యతలు ఉండాలి ప్రైవేట్ కంపెనీ ఏజెన్సీలకు అప్పజెప్ప వద్దు మున్సిపల్ పారిశుద్ధ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలి. పర్మినెంట్ కార్మికులకు గత మూడు సంవత్సరములుగా పెండింగ్ లో ఉన్న సరెండర్ లీవ్ లో ఎన్కాష్మెంట్ మరియు మూడు డిఏలు సత్వరం విడుదల చేయాలి. నంద్యాల పట్టణంలో జనాభా ప్రతిపాదికన మున్సిపాలిటీలో కార్మికులను పెంచాలి.ఏడాది కాలంలో పెండింగ్లో ఉన్న మరణించిన రిటైర్మెంట్ కార్మికుల స్థానాలలో వారి కుటుంబ సభ్యులకు పనులు కల్పించాలి. రెగ్యులర్ ఉద్యోగ కార్మికుల వలె అవుట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికుల రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాల కు పెంచాలి. ఈ సమస్యల పైన రాష్ట్ర ప్రభుత్వము ఈ నెల 24 నుంచి మార్చి 10 వరకు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల లో చర్చించి పరిష్కరించాలని అన్నారు. లేనియెడల దశల వారి ఆందోళనను నిర్వహిస్తున్న పరిష్కారం కాకపోతే ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలుపుమేరకు మార్చి ఆరో తారీకు చలో అసెంబ్లీకి పెద్ద ఎత్తున తరలిపోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నమ్మ జయమ్మ ఇస్తేరమ్మ రాణమ్మ మస్తానమ్మ తో పాటు 150 మంది కార్మికులు పాల్గొనడం జరిగింది.

# సివిల్ సప్లై హమాలీల కూలి రేట్ల నిధులను విడుదల చేయాలి




**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 24:**
సివిల్ సప్లై హమాలీల కూలి రేట్లు పెంచి వెంటనే ఇవ్వాలని, 13 నెలలుగా పెండింగ్లో ఉన్న కూలీల నిధులను వెంటనే విడుదల చేయకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని సిఐటియు పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి పి. వెంకట లింగం,రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఐదవ రోజు సివిల్ సప్లై గోడౌన్ హమాలీ కార్మికులు టేక్కే మార్కెట్ యార్డ్ ముందు ధర్నా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి గోపాల్, స్వాములు తో పాటు మరో ముప్పై ఐదు మంది కార్మికులు పాల్గొనడం జరిగింది. అనంతరం సిఐటియు పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్, సి ఐ టి యు జిల్లా కార్యదర్శి పి. వెంకట లింగం, యూనియన్ కార్యదర్శి గోపాల్ లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 9 నెలలు కావస్తున్న నేటి వరకు గత ప్రభుత్వం పెంచిన కూలిరెట్ల ను విడుదల చేయడంలో నిర్లక్ష్యం తగదని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత 13 నెలలుగా పెండింగ్లో ఉన్న కూలీల నిధులను విడుదల చేయకపోవడం వలన అమాలి కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని, ప్రతి ఒక్కరికి ప్రతినెల బియ్యం సరఫరా కావాలంటే రేయింబవళ్లు కష్టపడుతున్న కూలీల పట్ల ఇంత నిర్లక్ష్యం సరైంది కాదని అందరికీ బియ్యం సరఫరా చేసి కడుపు నింపుతున్న కూలీల పట్ల కడుపు నింపాల్సిన ప్రభుత్వం కడుపు మాడుస్తుందని పనిచేయండి అని నిమ్మకు నిరెత్తినట్లు నిర్లక్ష్యంగా ఉండడం సరైంది కాదని, ఇప్పటికే పెండింగ్లో ఉన్న ఈపీఎఫ్ కేసులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మె ఈనెల 28 వరకు నిర్వహించడం జరుగుతుందని అప్పటికి పరిష్కారం కాకపోతే మార్చి 7న విజయవాడలోని డిఎం కార్యాలయం ముట్టడి చేయడం జరుగుతుందని, అప్పటికి దిగి రాకపోతే రాష్ట్రవ్యాప్తంగా కార్మికులంతా నిరవధిక సమ్మె కైనా దిగాల్సి వస్తుందని ప్రజల ఇబ్బందులు పడతారని ప్రభుత్వం పైన తీవ్ర వ్యతిరేకత వస్తుంది వెంటనే ప్రభుత్వం కళ్లు తెరిచి సివిల్ సప్లై హమాలీ కూలిరేట్లను పెంచి వెంటనే అమలు చేయాలని అన్నారు.

# క్రీడాభారతి సేవలు రాష్ట్రమంత విస్తరిస్తాం.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 24:**
నంద్యాల లోని ఎస్ బి ఐ కాలనీ లోని శ్రీ రామకృష్ణ డిగ్రీ %డ% పీజీ కాలేజీ లో క్రీడ భారతి ఆంధ్ర ప్రదేశ్ ప్రాంత కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీ చంద్ర శేఖర్ జి , దక్షణ మధ్య సంయోజిక్, డాక్టర్ రామకృష్ణ రెడ్డి చైర్మన్ రామకృష్ణ విద్యాసంస్థలు, వైస్ ప్రెసిడెంట్, ఏపీ క్రీడాభారతి, ఎంవీ మాణిక్యాలు ఒలింపియన్ వెయిట్ లిఫ్టింగ్, ప్రెసిడెంట్ క్రీడ భారతి , మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా సాయంత్రం రాష్ట్ర కార్యవర్గ సభ్యులతో కర్నూలు, నంద్యాల జిల్లా క్రీడాభారతి సభ్యులతో పరిచయ క్రయక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో దక్షణ మధ్య సంయోజిక్, చంద్ర శేఖర్. జి మాట్లాడుతూ ఎప్రిల్ 1 నుంచి మళ్ళీ మార్చ్ 31 వరకు జరగబోయేటువంటి క్రీడాభారతి క్యాలెండర్లో ఇంపార్టెంట్ డేస్ ఏంటి ఏ డేస్ లో ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలో అనే విషయాలు సభ్యులకు క్లియర్ గా వివరించారు. అలానే రాష్ట్రంలో అన్ని జిల్లాల కంటే మెరుగ్గా దాదాపు 15 క్రీడా ఈవెంట్లను నిర్వహించనటువంటి క్రీడాభారతి అధ్యక్షుల ని సుధాకర్ ని, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ రామకృష్ణా రెడ్డి ని చంద్రశేఖర్ .జి అభినందించారు. ఇ లాంటి కార్యక్రమాలు మరిన్ని క్రీడాభారతి ఆధ్వర్యంలో జరగాలని వారు తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. అలానే ఈ సందర్భంగా రాష్ట్ర ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యక్షుడు గా ఎన్నికైనాటువంటి క్రీడాభారతి జిల్లా అధ్యక్షులు సుధాకర్ ని రాష్ట్ర కార్యవర్గ సభ్యులందరు కలిసి సన్మానించారు. డాక్టర్ రామకృష్ణా రెడ్డిగారు మాట్లాడుతూ క్రీడాభారతిని భవిష్యత్తులో నంద్యాల ప్రాంతంలో వక్కటే కాకుండా ఆంధ్రప్రదేశ్ అంతా మరింత విస్తృతంగా పర్యటించి క్రీడాకార్లుల్లో ఉన్నటువంటి నైపుణ్యం గుర్తించి వాళ్ళకి మంచి కోచింగ్ ఇచ్చి మంచి ప్రదర్శన చేసినటువంటి క్రీడకరులకీ శ్యాప్ ద్వారా గాని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా గాని సహకారం అందించి, మన ఆంధ్రప్రదేశ్ నుంచి ఉన్నత స్థాయి క్రీడాకారులని తయారు చేసే ధ్యేయంతో క్రీడాభారతి పనిచేస్తుంది అని తెలియచేసారు. అంతే కాకుండా ఈసమావేశంలో గతం లో సౌత్ ఇండియా 4 వ ర్యా%శీ%కు సాధించినటువంటి నంద్యాల విద్యార్థికి 11,000 రూపాయల చెక్కుని కూడా మన రాష్ట్ర కార్యవర్గం ఈరోజు ఆవిద్యార్థికి అందచేయడం జరిగింది.

# బీసీ రుణమేళా కు...అర్హులైన అభ్యర్థుల ధరఖాస్తుల పరిశీలన..!





ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 24:
నంద్యాల మున్సిపల్ టౌన్ హాల్ నందు సోమవారం ఉదయం 10గంటల నుండి మెప్మా జిల్లా అధికారి డి. వెంకటదాస్ ఆధ్వర్యంలో వివిధ బ్యాంకర్స్ తో కలిసి బీసీ రుణమేళా నిర్వహించి అందులో అభ్యర్థుల ధరఖాస్తులను పరిశీలన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రాష్ట్రప్రభుత్వం విడుదల చేసిన బీసీ రుణాలకు సంబంధించి ఆన్లైన్లో లబ్దిదారుల నుండి ధరఖాస్తులను స్వీకరించడం జరిగింది. ఈ మేరకు నంద్యాల మున్సిపాలిటీ పరిదిలో 3274 ధరఖాస్తులు రావడం జరిగిందని మెప్మా జిల్లా అధికారివెంటదాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మెప్మా జిల్లా అధికారి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన, బలహీన వర్గాల వారికి ఆర్థిక సహకారం అందించేందుకు వివిధ వ్యాపారు చేసుకోవడానికి రుణాలను అందించే కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నదన్నారు. ఈ ప్రక్రియలో భాగంగా బ్యాంకర్లతో సమావేశం నిర్వహించి ఎంత మంది లబ్ధిదారులకు రుణాలను నుంజూరు చేస్తారు. సమగ్రం చర్చించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా 3274 ధరఖాస్తులను వార్డుల వారిగా 8వార్డులకు ఒక టేబుల్ ఏర్పాటు చేసి సంబంధిత అధికారుల సమక్షంలో, బ్యాంకర్లు అర్హులైన వారి ధరఖాస్తులను పరిశీలించే కార్యక్రమం చేపట్టామన్నారు. అర్హులైన వారి జాబితాను ఉన్నత అధికారులకు నివేదిక సమర్పించడం జరుగుతుందని, త్వరలో అర్హులైన వారికి బ్యాంక్ నుండి రుణాల మంజూరు కార్యక్రమం చేపడతామని తెలిపారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో మందులు పంపిణి.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 24:** మహా శివరాత్రి మహొత్సవాలను పురస్కరించుకుని జనసేన పార్టీ తరపున సెవెన్ హిల్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ నిర్వహిస్తున్న వైద్య శిబిరానికి ఔషధాలను విరాళంగా అందజేసినట్లు నంద్యాల జనసేన సమన్వయకర్త పిడతల సుధాకర్, సెవెన్ హిల్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ భాగస్వామీ జనసేన నాయకులు సుధా మోహన్ రెడ్డి పేర్కొన్నారు. జనసేన పార్టీ సమాజసేవ, ప్రజా సంక్షేమం లక్ష్యంగా ముందుకు సాగుతున్న సందర్భంలో, ఈ వైద్య సేవా కార్యక్రమం ప్రజల ఆరోగ్య సంరక్షణకు ఎంతో తోడ్పడుతుందని జనసేన నంద్యాల సమన్వయకర్త పిడతల సుధాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి, కమిటీ సభ్యులు ఉస్మాన్ బాషా,జనసేన కార్యకర్తలు వెంకటేష్ ,సందీప్,మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకున్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



**ఆంధ్ర ప్రగతి శ్రీశైలం ఫిబ్రవరి 24:** నల్లమల అరణ్యంలో సుమారు 40 కిలోమీటర్ల దూరం కాలినడకన సోమవారం ఉదయం శ్రీశైలం చేరుకున్న నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకున్నారు. ఆత్మకూరు మండలం వెంకటాపురం మీదుగా అభయారణ్యంలో పాదయాత్రతో బైర్లూటి, నాగలూటి, నెక్కంటి పెచ్చెరువు భీముని కొలను కైలాస ద్వారం మీదుగా రెండు రోజుల పాదయాత్రతో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీశైలం చేరుకొని ముందుగా సాక్షి గణపతి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం సోమవారం శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి దర్శించుకున్నారు. దర్శనార్థం వచ్చిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ఆలయ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో శ్రీశైల దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరావు సాదర స్వాగతం పలికారు. వేద పండితులు, అర్చకులు ఆశీర్వచనం పలికి శేష వస్త్రంతో సన్మానం చేసి, తీర్థ ప్రసాదం అందించారు. ఎంపీ వెంట దేవస్థానం పిఆర్ఓ శ్రీనివాసరావు, ఎంపీ బైరెడ్డి శబరి చెల్లెలు బైరెడ్డి శర్వాణి, తదితర కుటుంబ సభ్యులు, టీడీపీ నాయకులు ఉన్నారు.

# నంద్యాల అభివృద్ధిలో యువకుల పాత్ర అవగాహన సదస్సు.

## సదస్సు స్థలాన్ని పరిశీలించిన ఎన్ఎండి ఫిరోజ్.





ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 24: నంద్యాల అభివృద్ధిలో యువకుల పాత్ర - తర్బియాత్ - సామాజిక అవగాహన - ఐకమత్యం - సమస్యల పరిష్కారం - రంజాన్ ఆధ్యాత్మికత తదితర అంశాలపై భారీ సభ నిర్వహించడం జరుగుతుందని ఈ సభను జయప్రదం చేయాలని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల నబీ నగర్ నందు గల కె ఏ కె అజీం వెంచర్ లో 26 ఫిబ్రవరి 2025 వ తేదీ ఉదయం 09:30 నిమిషాలకు భారీ సభను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం సభ జరిగే ప్రదేశాన్ని ఎన్ఎండి ఫిరోజ్ దగ్గరుండి పరిశీలించి వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కావున నంద్యాల ముస్లిం యువకులు ఈ సమావేశంలో పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సభ అనంతరం భోజన సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలను పరిష్కరించండి

**-పి4, ఎంఎస్ఎంఈ, మిస్సింగ్ హౌస్ హోల్డ్ డేటా సర్వేలను వేగవంతంగా పూర్తిచేయండి.**

**-పిజిఆర్ఎస్ కార్యక్రమంలో 168 దరఖాస్తులు. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**



**ఆంధ్ర ప్రగతి సున్నిపెంట/నంద్యాల 24:** ప్రజా సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం సున్నిపెంటలోని తాసిల్దార్ కార్యాలయం నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో పరిష్కరించాలన్నారు. స్వీకరించిన ప్రతి అర్జీని అధికారులు చదివి అధికారి లాగిన్ లో తప్పనిసరిగా ఆమోదించడంతో పాటు వితిన్ ఎస్-ఎల్ఎలోగా నాణ్యతతో పరిష్కరించాలని తెలిపారు. రీ ఓపెన్ అయిన దరఖాస్తులను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి పూర్తి చేయాలని సూచించారు. సీఎమ్ఓ కార్యాలయము, ఉప ముఖ్యమంత్రి, ఇతర ప్రముఖుల నుంచి వచ్చిన అర్జీలకు అధికారులు ప్రాధాన్యత ఇస్తూ ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. కింది స్థాయి అధికారులు పరిష్కరించిన అర్జీలకు సంబంధించిన ఎండార్స్మెంట్లను జిల్లా స్థాయి అధికారులు చదివి సమస్యలను ఏవిధంగా పరిష్కరిస్తున్నారో తెలుసుకొని ఆడిట్ ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా పి4 సర్వే, మిస్సింగ్ హౌస్ హోల్డ్ డేటా, ఎంఎస్ ఎంఈ సర్వే, చిల్డ్రన్ ఆధార్ అప్డేట్ లను మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని పారామీటర్లలో బనగానపల్లి, బేతంచెర్ల, సిరివెళ్ల మండలాలు వెనుకబడి ఉన్నాయని ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పెండింగ్లో ఉన్న సర్వే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా పిజిఆర్ఎస్ కార్యక్రమంలో 168 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు సమర్పించారు. ఈ సమస్యలన్నీ నిర్ణీత కాల పరిమితులోగా పరిష్కరించాలని ఎండార్స్ చేస్తూ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## అట్టహాసంగా శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయ

# ఐదవ వార్షిక మహోత్సవ కార్యక్రమం

**-పూజాధి, హోమ, కళ్యాణ కార్యక్రమాలతో పుసులూరు గ్రామంలో ఆధ్యాత్మిక శోభ.**

**-ఎద్దుల పందాలతో యువతలో ఉత్సాహం నింపిన వార్షిక మహోత్సవం.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ ఫిబ్రవరి 24: పుసులూరు గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. శ్రీ చెన్నకేశవ స్వామి ఐదవ వార్షికోత్సవ కార్యక్రమం అట్టహాసంగా, ఘనంగా జరిగింది. హోమ కార్యక్రమం, చెన్నకేశవ స్వామి, అమ్మవార్ల కళ్యాణ మహొత్సవం ఘనంగా జరపడం జరిగిందని ఆలయ నిర్వహకులు తెలిపారు. పుసులూరు గ్రామ ప్రజలందరూ భక్తి, శ్రద్ధలతో పలు పూజా కార్యక్రమలలో పాల్గొని అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆలయ ఐదవ వార్షికోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని పుసులూరు గ్రామంలో ఎద్దుల పందాలు నిర్వహించడం జరిగింది. ఇందులో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి తరపున కరుణామయ విద్యాసంస్థల చైర్మన్ దండే దస్తగిరి 20,116/-, భవనాసి హరిప్రసాద్ తరపున 15,116/-, చిలుకూరి రవి బాబు తరపున 10,116/- ప్రకటించడం జరిగిందని కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూసులూరు గ్రామ మాజీ సర్పంచ్ భవనాసి పుల్లయ్య, నెమలయ్య, అయ్యలూరయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వరల్డ్ టైలర్స్ డే సభకు ఎన్ఎండి ఫిరోజ్ కు ఆహ్వానం.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 24:** నంద్యాల రాయలసీమ టైలర్స్ ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 28 ఫిబ్రవరి 2025 వ తేదీ వరల్డ్ టైలర్స్ డే సందర్భంగా రామకృష్ణ డిగ్రీ కాలేజ్ దగ్గర వివేకానంద ఆడిటోరియంలో జరిగే సభకు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ని అతిథిగా ఆహ్వానిస్తూ వారికి ఆహ్వాన పత్రాన్ని అందజేసిన రాయలసీమ టైలర్స్ ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మక్బూల్ బాషా, జమాల్ బాషా, హుసేని, 11వ వార్డు ఇన్చార్జ్ అఫ్జల్, రాజా గౌడ్ , కబీర్ తదితరులు పాల్గొన్నారు.


## పట్టణంలో తారు తో కాకుండా పేపర్ తారు తో రోడ్లు వేస్తున్న వైనం



ఆంధ్రప్రగతి నంద్యాల ఫిబ్రవరి 24: ఎస్ డి పి ఐ నంద్యాల అసెంబ్లీ కార్యదర్శి ఎస్ సుల్తాన్ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని ఎన్టీఆర్ ఫంక్షన్ హాల్ నుండి ఫరూక్ నగర్ కు వెళ్లే రోడ్డు లో గత నెలలో పైపులైను పనులు చేసి దాదాపుగా నెల రోజులు గుంతను అలాగే ఉంచేసి అటు పోయే పాదాచారులకు, వాహనాలకు చాలా ఇబ్బందులకు గురి చేసినారు. తర్వాత సంబంధిత అధికారులు అక్కడి గుంతను పూడ్చివేసి దానిమీద పేపరు మందం తారు వేసి తూతూ మంత్రంగా పని చేసి వదిలేసినారు.తారు వేసిన తర్వాతి రోజే భారీ వాహనాలు దానిమీద వెళ్లేసరికి లోపలికి గుంత ఏర్పడి లోపలి మట్టి బయటికి కనిపిస్తూ వాహనదారులకు, పాదాచారులకు ఇబ్బంది ఏర్పడింది నిత్యం ఇటు వైపు పెద్దపెద్ద వాహనాలు వెళుతూ ఉంటాయి రోడ్డు ఇంకా లోపలికి కృంగిపోతే అటువైపు అనుకోకుండా ప్రమాదం జరిగే అవకాశం ఉంది. అటువైపు నుండి ఎక్కువగా భారీ వాహనాలు, పాదాచారులు మరియు ముఖ్యంగా స్కూల్ పిల్లలు వెళ్తూ ఉంటారు కావున ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని పేపరు రోడ్లు కాకుండా నాణ్యత గల రోడ్లను వేయవలసిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫరూక్ నగర్ బ్రాంచ్ నాయకులు సిద్ధిక్, సులెమన్ ఆరో వార్డు బ్రాంచ్ నాయకులు హుస్సేన్ భాష, సల్మాన్ పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు పునర్దించి కార్మిక సమస్యలు పరిష్కరించాలి.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 24:** రాష్ట్రంలో 42 వేల మంది భవన కార్మికులు పనులు చేసుకుని జీవిస్తున్నారని గత ప్రభుత్వంలో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును రద్దుచేయడం జరిగిందని కూటమి ప్రభుత్వము జరుగుతున్న అసెంబ్లీ సమావేశంలో చర్చించి భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ భవనిర్మాణ కార్మిక సంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టర్ కార్యాలయం ఏవో కి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు. వి రఘురాంమూర్తి ఏఐటియుసి పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విష్ణు పోచయ్య శాలిబాషాఅహమ్మద్ హుసేన్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# పథకం ప్రకారమే నన్ను ఇరికించి నా వ్యక్తిత్వ హననానికి పూనుకున్నారు.!

**-వైసీపీ నేత,మాజీ ఎస్టి కమిషన్ సభ్యుడు వడిత్యా శంకర్ నాయక్ మీడియాతో వెల్లడి. -గిరిజనుల కోసం నిరంతరం పని చేసిన వ్యక్తిని.**

ఆంధ్ర ప్రగతి విజయవాడ ఫిబ్రవరి 24:
రాజకీయంగా ఎదుర్కోలేక నన్ను ఇబ్బంది పెట్టాలని ఉద్దేశంతో నాపై కక్ష కట్టి కుట్ర పన్నారని గిరిజన ప్రజా సమాఖ్య వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు ఎస్టి కమిషన్ మాజీ సభ్యుడు వడిత్యా శంకర్ నాయక్ మీడియాతో మాట్లాడారు.
సోమవారం విజయవాడ గాంధీ నగర్ నందు ప్రెస్ క్లబ్ లో గిరిజన సంఘాల నేతలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. అసలేం జరిగిందనే వాస్తవాలు ప్రజలకు తెలియజేయాలని బాధ్యతతో ఈ మీడియా సమావేశం నిర్వహించాల్సి వచ్చిందని శంకర్ నాయక్ వెల్లడించారు. వారు మాట్లాడుతూ శుక్రవారం రోజున గురునానక్ కాలనిలో నిర్వహిస్తున్న, సోషల్ మీడియా కు సంబదించిన స్టూడియో 9 యూట్యూబ్ ఛానెల్ కి వెళ్ళాను.
నాకు అడ్రస్ పూర్తిగా తెలియలేదు అక్కడ ఉన్నవారు పక్కకు వెళ్తున్న నేను నాకు స్టూడియో 9 యూట్యూబ్ ఛానల్ చూయించారు.
ఒక గిరిజన బిడ్డగా చేస్తున్న పనులు అందరికి తెలిసేలా ఆ యూట్యూబ్ ఛానెల్ తో సంప్రదింపుల కోసం వెళ్ళనే తప్ప అక్కడ స్పా సెంటర్ ఉందని విషయం నాకు తెలియదు. అక్కడికి వెళ్లిన తర్వాత నాకు డోర్ ఓపెన్ చేశారు.రిసెప్షన్ కు వెళ్లామన్నారు. తర్వాత నేను కలవాల్సిన వ్యక్తి వస్తున్నారు అని నేను ఆగాను..
కొద్దిసేపటికే పోలీసులు వస్తున్నారని హడావుడి చేయడం మొదలుపెట్టారు.ఇది మీడియా కు సంబదించిన ఆఫస్ కదా పోలీసులు ఎందుకు వస్తున్నారు అని అనుకున్న.
అక్కడికి నా దగ్గరకి వచ్చిన సివిల్ లో ఉన్న వ్యక్తి నాకు ఎదురు వచ్చి పోలీసులు వస్తున్నారు...ఏది పడితే అది అడిగి ఇబ్బందులు పెడుతారని నాకు చెప్పి, అప్పుడు అతను మంచం కింద ఉంచారు. తర్వాత ఒక సీఐ రావటం అప్పుడే ఒక అమ్మాయిని కూడా తీసుకువచ్చారు... ఏమి చేయాలో తోచక ఆశ్చర్యానికి గురయ్యాను.
అక్కడ ఆ అమ్మాయిని, నన్ను కావాలనే నన్ను మంచం కింద ఉంచిన వ్యక్తే వీడియో తీశారు.
నేను ఏళ్ల తరబడి గిరిజన బిడ్డగా గిరిజనులకు ఎన్నో సేవలు చేశాను ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలకు నేను పాల్పడలేదు. నాకు ఇలాంటి చెడు అలవాట్లు ఏమీ లేవు. చెడు వ్యసనాలకు చాలా దూరంగా ఉంటాను ఇలాంటి కార్యక్రమాలకు నేను సహించే వ్యక్తిని కాను కేవలం నామీద పథకం ప్రకారం నా ఎదుగుదలను ఓర్వలేక వైఎస్ఆర్సిపి పార్టీలో ఉన్నందున నన్ను ఇలా ఇరికించి నాపై కక్ష సాధింపులకు పాల్పడ్డారు.
ఎస్టీ కమిషన్ ద్వారా గిరిజన ప్రజానీకానికి మంచి



పనులు చేశాను. నా పనితనం ఏంటో రాష్ట్ర ప్రజలకు అందరికీ తెలుసు. నేను ఎక్కడ లొంగక పోవడంతో నన్ను ఇలా ఇరికించారని మీడియాతో చెప్పుకుంటున్న,20 మంది అక్కడ స్పా లో పోలీస్ ద్వారా తెలిసినప్పుడు పదో వ్యక్తిగా నన్ను ఉంచారు.. మిగతా వాళ్లను ఎందుకు సోషల్ మీడియాలో చూపలేదు నన్ను మాత్రమే టార్గెట్ చేయడంలో మీ అంతర్యం ఏమిటో అర్థం కావడం లేదు. నేను ఎవరిని హాని చేసే వ్యక్తిని కాను,నా వీడియో ని విడుదల చేసి రాజకీయ కుట్ర గా వాడుకున్నారు.నేను ఏ తప్పు చెయ్యలేదు.నేను ప్రస్తుతం ఇప్పుడున్న ఇలాంటి దుస్తులతోనే నేను ఉన్నాను.. నా వంటి పై దుస్తులు లేకుండా నేను ఆ వీడియో లలో లేనే...అమ్మాయితో కూడా రెడ్ హ్యాండెడ్ గా లేను..కావాలనే వీడియో ని చిత్రికరించారు.దీనిపై పూర్తి స్థాయిలో న్యాయ విచారణ చెయ్యాలి.కేవలం వాంటెడ్ గా నా వీడియో లను కావాలనే మీడియా కు ఇచ్చారు. నా మీద వేసినా మచ్చను పోఎంత వరకు న్యాయ పోరాటం చేస్తానని అన్నారు...
ఎవరు ఎన్ని కుతంత్రాలు చేసిన, నేను గిరిజన ఆదివాసుల తరపున నా గొంతు వినిపిస్తాను.
పోలీసులు శాఖలో స్పా కొవ్వొట్టులు ఉన్నారు.. వారు కావాలనే నా వీడియో స్, ఫొటోస్ లు మీడియా కి ఇచ్చారు రాజకీయంగా అణిచివేతకు గురి చేయాలనే ఉద్దేశంతోనే నా వీడియోలను సోషల్ మీడియాలో వైరల్ చేశారని తీవ్రంగా ఖండించారు.
నేను వెళ్ళింది ఛానెల్ కా లేదా, స్పా కా అనేది నాకు తెలియదు... నేను వైసిపిలో ఉన్న కాబట్టి అక్కడ వెళ్లిన తర్వాత నాపై స్టింగ్ ఆపరేషన్ చేసి కుట్రపన్నీ నన్ను ఇలా ఇరికించేశారు.
నాపై వేసిన ఆరోపణలు వాస్తవం కాదు ఆవాస్తమని ఈ సంఘటనపై న్యాయ విచారణ జరిపి వాస్తవాలను వెలికి తీయాలని ప్రభుత్వాన్ని కోరుచున్నామన్నారు. ఈ సమావేశంలో గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, ప్రకాశం జిల్లా అధ్యక్షుడు సైదా నాయక్, యువజన అధ్యక్షుడు హనుమంతు నాయక్, జగ్గయ్యపేట వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి బద్దు నాయక్, విజయవాడ దుర్గా నాయక్, శాలిని బాయి, తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో వేదావతి ప్రాజెక్టుకు వెయ్యి కోట్లు నిధులు కేటాయించాలి.

**-నిలిచిపోయిన వేదవతి ప్రాజెక్టు పనులు ప్రారంభించాలి. -సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బి గిడ్డయ్య.**

ఆంధ్ర ప్రగతి ఆస్పరి ఫిబ్రవరి 24:
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ప్రాజెక్టు పనులు ప్రారంభించాలని వేదావతి ప్రాజెక్టు కు వెయ్యి కోట్లు నిధులు కేటాయించాలని, తాసిల్దార్ కార్యాలయం ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బి గిడ్డయ్య హాజరై వారు మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన నియోజకవర్గం,ఆలూరు తాగునీటికి సైతం తుంగభద్ర దిగువ కాలు పై ఆధారపడి ఇక్కడ ప్రజలు జీవిస్తున్నారని, ఏట నియోజకవర్గం కరువు కాటకాలకు నీలయంగా మారిందని, నియోజకవర్గం లోని గుల్యం దగ్గర వేదావతి ప్రాజెక్టు ఎత్తిపోతల పథకాన్ని 8. 5 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించి 80 వేల ఎకరాలకు సాగునీరు 10 లక్షల మంది ప్రజలకు త్రాగునీరు అందించవచ్చని నిపుణులు అంచనా వేశారు ,ఈ ప్రాంతానికి త్రాగునీరు సాగినీరు దించాలంటే వేదవతి ప్రాజెక్టు ఏకైక శరణ్యం గత అనేక సంవత్సరాల నుంచి ప్రభుత్వాల మీద ఒత్తిడి చేస్తున్నారు. ప్రభుత్వాలు పాలకులు మారుతున్న ఈ



ప్రాజెక్టు మాత్రం ఒక్క అడుగు కూడా ముందుకు సాగడం లేదు దీని కారణంగా ప్రాంత ప్రజానికి తీరని అన్యాయం జరుగుతున్నది గత ఎన్నికల సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలూరు ప్రజాగలం సభలో మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే వేదవతి ప్రాజెక్టు నిర్మిస్తామని 80 వేల ఎకరాలకు పైగా సాగునీరు అందించడంతోపాటు 235 గ్రామాలకు, రెండు మున్సిపాలిటీలకు త్రాగునీరు అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం వచ్చి ఇన్ని రోజులు అయినా ప్రాజెక్టు ఊస ఎత్తడం లేదు కావున తక్షణమే వేదవతి ప్రాజెక్టును పూర్తి చేసి నియోజవర్గం ప్రజలకు త్రాగునీరు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం తాసిల్దార్ రామేశ్వర రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కృష్ణమూర్తిరైతు సంఘం మండల అధ్యక్షులు బడే సబ్ సిపిఐ సీనియర్ నాయకులు బ్రహ్మయ్య నల్లన్న రామాంజిని రంగప్ప గోరంట్ల రామంజిని తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నిబంధనలు పాటించని రెయిన్బో స్కూల్ ని సిజ్ చేయాలి

**-కలెక్టర్ రంజిత్ బాషా కు వినతిపత్రం అంద చేసిన ఆర్పీ ఎస్ ఎఫ్, ఆర్ యూ ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు.**



**ఆంధ్ర ప్రగతి కర్నూలు ఫిబ్రవరి 24:**
నందవరం మండలంలో ప్రభుత్వం నిబంధనలు పాటించని రెయిన్బో స్కూల్ ని సిజ్ చేయాలి అని ఆర్ పి ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ ఆఫ్రిది, ఆర్ యూ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు రఘునాథ్ లు కలెక్టర్ రంజిత్ బాషా కి ఫిర్యాదు చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నందవరం మండలంలో ఉన్న రెయిన్బో స్కూల్ కీ ప్రభుత్వం నుంచి ఫైర్, పొల్యూషన్, సౌండ్ అనుమతులు లేవని ముఖ్యంగా స్కూల్ బస్ కి ఫిట్నెస్ పర్మిట్ లేకుండానే బస్ ఏర్పాటు చేశారు. స్కూల్ యాజమాన్యం ఆటోలలో వ్యాన్లో అధిక మొత్తంలో విద్యార్థులను తరలిస్తూ విద్యార్థుల యొక్క జీవితాలతో చలగాటమాడుతున్నారని.ఆవేదన వ్యక్తం చేశారు. అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తూ దానికి అదనంగా బుక్స్,యూనిఫామ్ ఫీజ్, బస్ ఛార్జీలని వసూలు చేయడం దారుణమని స్కూల్ యొక్క వాహనాలను ఆర్టీవో గారు ఫైన్ లు వేసిన కూడా ఇప్పటికే అలాగే ఆటోలలో వ్యాన్లో విద్యార్థులను తరలిస్తు రెయిన్బో స్కూల్ యాజమాన్యం మాత్రమే మాకు ఏమి సంబంధం లేనట్లు ప్రవర్తిస్తున్నారని వారన్నారుఆ స్థలంపెట్రోల్ బంక్ కోసంఏర్పాటు చేయడానికిపర్మిషన్లు తెచ్చుకోవడం జరిగిందికానీ పెట్రోల్ బంక్ కోసం తెచ్చుకున్నటువంటి పర్మిషన్ లో స్కూలు ఎలా పెడతారని వారు ఆరోపించారు. ఈ విషయంపై స్పందించిన కలెక్టర్ రంజిత్ భాష స్కూల్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డీఈవో కి ఆదేశించారు.



# ట్రాఫిక్ మరియు క్యూ లైన్ కంపార్ట్మెంట్లు పరిశీలించిన జిల్లా ఇంఛార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ ఫిబ్రవరి 24:**
నంద్యాల జిల్లా ఆత్మకూరు సబ్ డివిజన్ పరిధిలో గల శ్రీశైలం నందు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా మరియు గవర్నర్ పర్యటన నిమిత్తం బందోబస్తు ఏర్పాట్లను నంద్యాల జిల్లా ఇంఛార్జ్ ఎస్పి విక్రాంత్ పాటిల్ స్వయంగా పరిశీలించారు.
ఈ సందర్భంగా శ్రీశైలం టోల్గేట్ నంది సర్కిల్, భ్రమరాంబ గెస్ట్ హౌస్ ,గుడి పరిసరాలు, భక్తుల కంపార్ట్మెంట్ లు, శివస్వాముల క్యూ లైన్, లడ్డు కౌంటర్ ,గుడి లోపల క్యూలైన్లు మొదలగు వాటిని పరిశీలించి అక్కడ విధులలో ఉన్న సిబ్బందికి నిరంతరం అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు జారీ చేశారు.అనంతరం కమాండ్ కంట్రోల్ కు చేరుకుని సీసీ టీవీ కెమెరాల ద్వారా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తుల రద్దీని పరిశీలించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని,ఎద్దైనా అనుకోని సంఘటన జరిగితే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు శ్రీశైలం ఇన్స్పెక్టర్ ప్రసాదరావు,విజయ భాస్కర్ పాల్గొన్నారు.

# ఆ దారిలో ప్రయాణం నరకం..!

**-సులేకేరి నుంచి హల్వి వరకు పాడైపోయిన రోడ్డును కొత్త రోడ్డు వేయాలి.**
**-వాహనాలు నడపాలంటే ఇబ్బంది.**

ఆంధ్ర ప్రగతి కౌతాళం ఫిబ్రవరి 24:
ఆటోలోనే మహిళలు ప్రసవించవలసిన పరిస్థితులు ఉన్నాయి. కౌతాళం మండలంలో మారుమూల ప్రాంతాలకు వెళ్లే రహదారులన్నీ అధ్వానంగా మారాయి. సులేకేరి నుంచి హాల్వి ఈ రోడ్లలో ప్రయాణించాలంటే భయపడే పరిస్థితి నెలకొంది, ఆ రహదారిలో ప్రయాణం అంత ఈజీ కాదు అంటూ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కే మల్లయ్య అన్నారు.కూటమి ప్రభుత్వం పదేపదే రోడ్లన్నీ సంక్రాంతి పండుగలోపు ఏ రోడ్డు కూడా గుంతలు లేకుండా చూసుకుంటామని ప్రగల్బాలు పలికినారు ..మండలంలో రోడ్లన్నీ అధ్వానంగా తయారైనాయని ఆయన అన్నారు. సులెకేరి నుంచి హాల్వి కి 8 కిలోమీటర్లు ప్రయాణించాలంటే ప్రమాదాలను కొని తెచ్చుకోవడం అని ఆయన అన్నారు. ఈ రోడ్డు గుండా పెద్దపెద్ద ఇసుక టిప్పర్లు తిరగడం వల్ల మొత్తం రోడ్డంతా డ్యామేజ్ అయి పనికి రాకుండా పోయినది. గతంలో కౌతాళం నుంచి సులేకేరి వరకు తారు రోడ్డు వేసి వదిలినారు. ఇదే రోడ్డులో ప్యాచ్ వర్క్ గుంతలు పూడ్చినారు. కానీ సులేకేరి నుంచి హాల్వి వరకు రోడ్డు మొత్తం డ్యామేజ్ అయిపోయి నడవడానికి ఇబ్బందికరంగా మారినది అందుకు కొత్తగా రోడ్డు వేయాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నాం. ఈరోజు సిపీఎం పార్టీగా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కే మల్లయ్య మండల నాయకులు ఉలిగయ్య, సోమేశ్ ,ఈరన్న తదితరులు సులేకేరి నుంచి హా ల్వివరకు రోడ్డును పరిశీలన చేయడం అయినది .అందుకు కూటమి నాయకులు అధికారులు వెంటనే స్పందించి రోడ్డు వేయాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నాం.



# మోడల్ స్కూల్లో 6 తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు.

**-ప్రిన్సిపల్ కే. లక్ష్మణ రావు..**

ఆంధ్ర ప్రగతి మహానంది, ఫిబ్రవరి 24:
మహానంది మండల తిమ్మాపురం గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్లో ఆరవ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ప్రక్రియ మొదలైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ కే. లక్ష్మణ రావు ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు ప్రవేశాలకు సంబంధించి, వివరాలు విడుదల చేసినట్లు తెలిపారు. ఈనెల 25వ తేదీ నుంచి, మార్చి 31వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ మొదలైనట్లు తెలిపారు. ప్రవేశ పరీక్ష తేదీ 20 ఏప్రిల్ ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటుందన్నారు. పరీక్ష ఫీజు ,ఓసి, బిసి లకు 150 రూపాయలు, ఎస్సీ, ఎస్టీలకు 75 రూపాయలు ఉంటుందని తెలిపారు. 2023 24, 25 విద్యా సంవత్సరంలో 4,5 తరగతుల్లో చదివి ప్రమోషన్ కు అర్హత కలిగి ఉండాలని,ఓసి, బీసీ విద్యార్థులు 1 సెప్టెంబర్ 2013 నుంచి 31 ఆగస్టు 2014 మధ్య జన్మించి ఉండాలన్నారు.ఎస్సీ, ఎస్టి విద్యార్థులు 1 సెప్టెంబర్ 2011 తేదీ నుండి 31 ఆగస్టు 2014 తేదీ మధ్య జన్మించి ఉండాలని తెలిపారు.ఆసక్తిగల విద్యార్థులు **cse.ap.gov.in%** లేదా **apms.ap.gov.in** వెబ్సైట్లో నందు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు ఆదర్శ పాఠశాల




9492406058, 9502429106 చరవాణి నెంబర్లను సంప్రదించాలన్నారు.

# ఇరు రాష్ట్రాలు తేల్చుకోండి

**ఇరురాష్ట్రాల సీఈలు నిర్ణయానికి రావాలి నీటి పంపకాలపై కేఆర్ఎంబీ వెల్లడి**

**కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ప్రత్యేక సమావేశం**




హైదరాబాద్, ఫిబ్రవరి 24, ఆంధ్ర ప్రగతి :కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ప్రత్యేక, అత్యవసర సమావేశం జరిగింది. ప్రస్తుత నీటి సంవత్సరంలో మిగిలిన కాలానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు నీటి వాటాలపై చర్చించేందుకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కేఆర్ఎంబీ ఛైర్మన్ అతుల్ జైన్ నేతృత్వంలో హైదరాబాద్ జలసౌధలో సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, తెలంగాణ నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శితో బోర్డు ఛైర్మెన్ సమావేశానికి హాజరయ్యారు.ప్పటికే ఏపీ ఎక్కువ నీటిని వినియోగించుకున్నందన్న తెలంగాణ శ్రీశైలం నుంచి ఏపీ నీటి వినియోగాన్ని పూర్తిగా ఆపాలని డిమాండ్ చేసింది. నీటి అవసరాలపై ఇరురాష్ట్రాల సీఈలు నిర్ణయానికి రావాలన్న కేఆర్ఎంబీ సాగర్ కింద పంటల దృష్ట్యా నిర్ణయం తీసుకోవాలని కోరింది. ప్రస్తుత ఏడాది కృష్ణా జలాల్లో తెలంగాణకు 131, ఆంధ్రప్రదేశ్ కు 27 టీఎంసీలు మిగిలి ఉన్నాయని ఇటీవల బోర్డు తేల్చింది. ఈ నెల11 వ తేదీ వరకు నాగార్జున సాగర్?లో 510 అడుగుల పైన 63, శ్రీశైలంలో 834 అడుగుల పైన 30 టీఎంసీల నీరు మిగిలి ఉంది. రెండు జలాశయాల్లో నీటి నిల్వలు, జూన్ – జూలై వరకు తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని వివిధ ఔట్ లెట్ల నుంచి నీరు తీసుకునే ప్రణాళిక వివరాలు ఇవ్వాలని రెండు రాష్ట్రాలను ఇప్పటికే బోర్డు కోరింది. అటు ఆంధ్రపదేశ్ ఎక్కువ నీటిని ఉపయోగించుకుంటోందని, తెలంగాణ ప్రభుత్వం బోర్డు కేంద్ర ప్రభుత్వానికి కొన్ని రోజులు క్రితం ఫిర్యాదు చేసింది.

## మిర్చి రైతులకు కేంద్రం గుడ్‌న్యూస్

# కనీస ధర రూ. 11,781కు పెంపు

అమరావతి, ఫిబ్రవరి 24, ఆంధ్ర ప్రగతి :
ఏపీలో మర్చిధరలు పడిపోవడంతో రైతుల్ని ఆదుకోవడానికి కేంద్రాన్ని చంద్రబాబు రంగంలోకి దించారు. మార్కెట్ ఇంటర్‌వెన్షన్ స్కీమ్ కింద కేంద్రం కనీస ధరను రూ. రూ. 11,781 గా నిర్ణయించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. క్వింటా మిర్చికి ఈ ధర వర్తిస్తుంది. ధరలు భారీగా పడిపోవడంతో రైతులు నష్టానికి అమ్ముకుంటున్నారు. ఇక నుంచి సాగు ఖర్చు.. అమ్మకపు వ్యయం మధ్య వ్యత్యాన్ని కేంద్రం చెల్లిస్తుంది.వ్యవసాయ ఉత్పత్తుల ధరలు బాగా పడిపోయినప్పుడు, రాష్ట్రాలు సాయం కోరితే మద్దతు ధర పథకాల పరిధిలోకి రాని వ్యవసాయ ఉత్పత్తులను కేంద్రం సేకరిస్తుంది. కేంద్ర ప్రభుత్వం ఆ నష్టాలను భరిస్తుంది. దీనికి మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ అని పేరు పెట్టారు. కేంద్రం గిట్టుబాటు ధర ప్రకటించే వాణిజ్యపంటల జాబితాలో మిర్చి చేర్చకపోవడం వల్ల మిర్చికి ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఎగుమతులు కేంద్రం చేతిలోనే ఉంటాయి కాబట్టి..ఎగుమతి విధానంపై కేంద్రం కొన్ని నిర్ణయాలు తీసుకుంటే డిమాండ్ పెరిగే అవకాశం ఉంది. ఏపీలో దాదాపు 4 లక్షల ఎకరాల్లో మిర్చి



సాగు చేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోనే 1.40 లక్షల ఎకరాల్లో సాగు చేసినట్లుగా ప్రభుత్వ వర్గాలుచెబుతున్నాయి. ఎకరాకు రూ.లక్షన్నర నుంచి రూ.రెండు లక్షలు పెట్టుబడి ఖర్చులవుతాయి. ఓ ఏడాది క్వింటాల్ గరిష్టంగా రూ.26 వేల వరకు వెళ్లడంతో రైతులు ఈసారి కూడా అధిక ధరలు వస్తాయన్న భావనతో భారీగా సాగు చేశారు. 2024 మార్చి తర్వాత ధర రూ.20వేల నుంచి సగానికి పడిపోవడంతో రైతులు మళ్లీ ధరలు పెరుగుతాయనే ఆశతో కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసుకున్నారు. అప్పటి నుంచి ధరలు ఆశించిన స్థాయిలో పెరగకపోవడంతో 30 లక్షల బస్తాలకు పైగా స్టోరేజీల్లోనే మిగిలిపోయింది. ఇప్పుడు పదిలక్షల బస్తాల కొత్త పంట కూడా వచ్చి చేరడంతో మొత్తంగా దాదాపు 40 లక్షల బస్తాలు కోల్డ్ స్టోరీజీల్లోనే ఉన్నాయి. ఈ కారణంగా కూడా ధరలు తగ్గుతున్నాయి. మిర్చి రైతులకు మేలు చేసేందుకు వారి పంటలకు సరైన ధర ఇప్పించేందుకు చంద్రబాబునాయుడు ఢిల్లీ పర్యటనలో పలువురు కేంద్ర మంత్రుల్ని కలిశారు. తర్వాత రామ్మోహన్ నాయుడు, పెమ్మసానిచంద్రశేఖర్ వంటి వారు కేంద్ర వ్యవసాయశాఖతో నిరంతరం సంప్రదింపులు జరిపి.. మద్దతు ధరను ప్రకటించేలా చేయగలిగారు. ఈ నిర్ణయంతో ధరలు పెరిగే అవకాశాలు కూడా ఉన్నాయని అంచనా వేస్తున్నారు. ఎగుమతలపై కేంద్రం విధించిన కొన్ని ఆంక్షలను తొలిగిస్తే డిమాండ్ పెరుగుతుందని భావిస్తున్నారు. ఈ దిశగా కూడా రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ప్రయత్నాలు చేస్తున్నారు.

# ఊబకాయంపై ప్రధాని మోడీ ఆందోళన

**వంటనూనెల వినియోగం తగ్గించండి -ప్రజల్లో అవగాహన కోసం పదిమంది నామినేట్**

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24, ఆంధ్ర ప్రగతి :
దేశంలో ఊబకాయ సమస్య పెరిగిపోతుందని.. దీనిపై పోరాటం చేయాల్సిన అవసరం ఉందని ప్రధాని మోడీ అన్నారు. ఈ సమస్యను అధిగమించాలంటే.. వంట నూనెల వినియోగాన్ని తగ్గించాలని ఆయన సూచించారు. ఈ సమస్యపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి పది మంది ప్రముఖులను నామినేట్ చేశారు. వారిలో ప్రముఖ మలయాళ నటుడు మోహన్‌లాల్, గాయకురాలు శ్రేయోఘోషల్ కూడా ఉన్నారు. ఆదివారం జరిగిన మన్‌కీబాత్ 119వ ఎపిసోడ్ కార్యక్రమంలో మోడీ ఊబకాయ సమస్య గురించి ప్రస్తావించారు. 'గత కొన్నేళ్లుగా దేశంలో ఊబకాయ సమస్య పెరిగిపోతుంది. ముఖ్యంగా చిన్నారుల్లో ఈ సమస్య పెరిగిపోతోంది. ఈ సమస్యను అధిగమించాలంటే



తినే ఆహారంలో చిన్న చిన్న మార్పులు చేసుకోవాలని ఆయన సూచించారు. గత కొన్నేళ్లుగా ఊబకాయం కేసులు రెట్టింపయ్యాయి. ఈ గణాంకాలు ఆందోళన కలిగిస్తోంది. ప్రతి ఎనిమిది మందిలో ఒక్కరైనా ఊబకాయ సమస్యతో బాధపడుతున్నారు. ఈ సమస్యను అధిగమించాలంటే ప్రతినెలా పదిశాతం వంట నూనె వినియోగాన్ని తగ్గించాలి. ఈ చిన్న మార్పు ప్రజారోగ్యంపై పెద్ద ప్రభావం చూపుతుంది. మీ ఆహారపు అలవాట్లు మిమ్మల్ని ఫిట్‌గా ఉంచుతాయి. ఈ సమస్యపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు.. ఆరోగ్యవంతమైన దేశాన్ని నిర్మించేందుకు క్యాంపెయిన్ నిర్వహించాలి' అని ఆయన అన్నారు. -ాగా, ఈ క్యాంపెయిన్‌కు ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా, జమ్ము కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా, యువ షూటర్ మను బాకర్, వెయిట్ లిఫ్టర్ మీరాబాయి చాను, ప్రముఖ నటులు దినేశ్‌లాల్ యాదవ్, ప్రముఖ మలయాళ నటుడు మోహన్‌లాల్, మాధవన్, గాయకురాలు శ్రేయా ఘోషల్, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేకని, రాజ్యసభ ఎంపి సుధామూర్తి అను ప్రధాని మోడీ నామినేట్ చేశారు. ఈ మేరకు వీరి పేర్లను మోడీ ఎక్స్ పోస్టులో వెల్లడించారు.

# కుంభమేళాపై వక్రబుద్ధి

**తప్పుడు కథనాల పై అధికారుల చర్యలు -140 సోషల్ మీడియా అకౌంట్స్ సీజ్**

ప్రయాగ్‌రాజ్‌ఫిబ్రవరి 24, ఆంధ్ర ప్రగతి : ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ లో జరుగుతున్న ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం మహాకుంభమేళా మరో రెండు రోజుల్లో ముగియనుంది. 45 రోజుల పాటూ సాగే ఈ కుంభమేళాలో ఇప్పటికే 60 కోట్ల మందికిపైగా భక్తులు త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారు. అయితే, మహాకుంభ్‌పై తప్పుదారి పట్టించే కంటెంట్ సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. కొందరు దీనిపైనా దురుద్దేశ్య పూర్వక కథనాలు ప్రసారం చేపట్టారు. దీంతో వీటిపై అధికారులు చర్యలు చేపట్టారు. మహాకుంభ్‌పై తప్పుదారి పట్టించే కంటెంట్‌ను వ్యాప్తి చేసిన 140 సోషల్ మీడియా అకౌంట్స్‌పై కేసు నమోదు చేసినట్లు మహాకుంభ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ వైభవ్ కృష్ణ వెల్లడించారు. ఆయా సోషల్ మీడియా ఖాతాలపై 13 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు తెలిపారు. ఇక ఈ మహాకుంభమేళా ముగింపు రోజు ఫిబ్రవరి 26న జరగనున్న మహాశివరాత్రి పండుగకు అవసరమైన అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసినట్లు ఆయన వెల్లడించారు. ఆరోజు పెద్ద సంఖ్యలో జనం ప్రయాగ్‌రాజ్‌కు వస్తారని అంచనా వేసినట్లు చెప్పారు. ఈ మేరకు మహాకుంభ్ ప్రాంతంలో ఎక్కడా ట్రాఫిక్ జామ్ లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఎంత మంది యాత్రికులు వచ్చినా పోలీసు యంత్రాంగం పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. కాగా, పౌష్ పూర్ణిమ సందర్భంగా జనవరి 13న ఈ మహాకుంభమేళా ప్రారంభమైన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 26 శివరాత్రితో ముగియనుంది. దాదాపు 45 రోజుల పాటు సాగే ఈ కుంభమేళాకు ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు కోట్లాదిగా తరలివస్తున్నారు. అక్కడ గంగ, యమున, సరస్వతి నదులు కలిసే పవిత్ర త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. మరో రెండు రోజుల్లో ఈ కుంభమేళా ముగియనుంది.

## ఎన్ని ఏఐలు వచ్చినా... ఐదుగురు

# మనుషులతో సమానం కాదు

## : నందన్ నీలేకని

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 24, ఆంధ్ర ప్రగతి :
ఇప్పుడు దాదాపు ప్రతి రంగాన్ని ఏఐ (కృత్రిమ మేధ) టెక్నాలజీ శాసించే పరిస్థితి నెలకొంది. ఏఐతో పనులు సులువుగా నెరవేరుతుండడంతో, ప్రభుత్వాలు సైతం ఈ దిశగా అడుగులు వేస్తున్నాయి. అయితే, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేకని ఆలోచనలు మరోలా ఉన్నాయి. మీరు ప్రపంచంలోని ఏఐలు అన్నింటినీ తీసుకురండి... కానీ ఐదుగురు మనుషులు కలిసి పనిచేసిన దాంతో సమానం కాదు అని అన్నారు. ఏఐ కంటే మానవ మేధ గొప్పదని మీరే అంటారు అని వ్యాఖ్యానించారు.
బొత్తిగా తెలియని సాంకేతిక నైపుణ్యాల కోసం పాకులాడడం కంటే, ఏఐ ప్రతిఫలించలేని స్వీకరణ సామర్థ్యాలను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ఏఐ ఎంతో యాంత్రికమైన వ్యవస్థ అని, ఇది మానవ శక్తిని పూర్తిగా భర్తీ చేయలేదని అభిప్రాయపడ్డారు.
టెక్నాలజీ ఎంత అభివృద్ధి చెందినా, మనిషికి మాత్రమే సాధ్యమైన అంశాలు కొన్ని ఉంటాయని... పరస్పర సహకారం, సృజనాత్మకత, సానుభూతి, నాయకత్వం వంటి విషయాల్లో మానవ శక్తిని ఏఐ



అధిగమించలేదని నందన్ నీలేకని వివరించారు.
ఏఐ ఎంత యాంత్రికంగా మారుతుందో, మానవ గుణాలు అంత విలువైనవిగా మారతాయని పేర్కొన్నారు. ఏఐ ఎప్పుడూ సృష్టించలేదని, కేవలం అనుకరిస్తుందని నందన్ నీలేకని ఒక్క మాటలో తేల్చేశారు.

# శ్రీలంక అదుపులో 700పైగా బోట్లు

## రామేశ్వరంలో మత్స్యకారుల ఆందోళన

చెన్నై, ఫిబ్రవరి 24, ఆంధ్ర ప్రగతి : తమిళనాడులోని రామేశ్వరంలో మత్స్యకారులు సోమవారం నుండి నిరవధిక సమ్మెకు దిగారు. శ్రీలంక నేవీ నిర్బంధంలో ఉన్న మత్స్యకారులను, పడవలను వంటనే విడుదల చేయాలని మత్స్యకారుల సంఘం డిమాండ్ చేస్తోంది. 700కిపైగా బోట్‌లను హార్బర్‌లో నిలిపివేయడంతో రామేశ్వరంలోని ఫిషింగ్ హార్బర్ నిర్మానుష్యంగా మారింది. శ్రీలంక నేవీ నిర్బంధించిన బందీలను వెంటనే విడిపించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని సమావేశంలో తీర్మానం చేసినట్లు రామేశ్వరం మత్స్యకారుల సంఘం కార్యదర్శి సగాయం పేర్కొన్నారు. మత్స్యకారుల బోట్లను వేలం వేయకుండా చూడాలని కోరారు. త శనివారం రామేశ్వరం నుండి 440 బోట్లలో మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లారు. పాల్క్‌బే సముద్ర ప్రాంతంలో చేపల వేట సాగిస్తుండగా, శ్రీలంక నేవీ అధికారులు పెట్రోలింగ్ బోట్‌లో అక్కడికి చేరుకున్నారు. అంతర్జాతీయ సముద్ర సరిహద్దును దాటారంటూ 5 పడవలను, 32 మంది మత్స్యకారులను అదుపులోకి తీసుకున్నారు. భారతీయ మత్స్యకారులను శ్రీలంకనేవీ అదుపులోకి తీసుకుంటున్న ఘటనలు పెరగడంపై తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్య శాశ్వత పరిష్కారం కోసం సంయుక్త కార్యవర్గాన్ని (జెడబ్ల్యుజి) సమావేశపరచాలని విదేశాంగమంత్రి జై శంకరకు రాసిన లేఖలో పేర్కొన్నారు. గత జనవరి నుండి 131 మంది తమిళనాడు మత్స్యకారులను శ్రీలంక నేవీ అదుపులోకి తీసుకుంది. 18 బోట్లను స్వాధీనం చేసుకుంది.

# మీరు 11 మంది వచ్చింది 11 నిమిషాల కోసమా?

**జనాలు ఛీ కొడుతున్నా జగన్ తీరు మారడం లేదంటూ ఘాటు వ్యాఖ్యలు**

**ప్రజా సమస్యల కన్నా మీకు ప్రతిపక్ష హెూదానే ముఖ్యమా? అని నిలదీసిన షర్మిల**

**సభ్యత్వాలు రద్దవుతాయనే భయంతో హాజరు కోసం వచ్చారా? అని మండిపాటు**

**అమరావతి** ఫిబ్రవరి 24, ఆంధ్ర ప్రగతి :
వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల మరోసారి తీవ్ర విమర్శలతో విరుచుకుపడ్డారు. ఏపీ అసెంబ్లీలో జగన్, వైసీపీ సభ్యుల తీరును తప్పుబడుతూ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఆమె నిలదీశారు. జనాలు ఛీ కొడుతున్నా జగన్ తీరు మాత్రం మారడం లేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మీరు 11 మంది ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వచ్చింది 11 నిమిషాలు ఉండటానికా? అని ప్రశ్నించారు. ప్రజా సమస్యల కన్నా మీకు ప్రతిపక్ష హెూదానే ముఖ్యమా అని నిలదీశారు. సభ్యత్వాలు రద్దవుతాయనే భయంతో హాజరు కోసం వచ్చారా? కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించడానికి మీకు ప్రతిపక్ష హెూదానే కావాలా ? అంటూ వరుస ప్రశ్నలు సంధించారు.అలాగే గవర్నర్ ప్రసంగంపై కూడా షర్మిల విమర్శలు గుప్పించారు. ఆయన ప్రసంగంలో పసలేదని పేర్కొన్నారు. సూపర్ సిక్స్ హామీల అమలు కోసం ఎదురుచూస్తున్న రాష్ట్ర ప్రజలకు గవర్నర్ ప్రసంగం తీవ్ర నిరాశను మిగిల్చిందని ఆమె దుయ్యబట్టారు.



# మార్చి19 వరకు ఎపి అసెంబ్లీ సమావేశాలు

అమరావతి,ఫిబ్రవరి 24, ఆంధ్ర ప్రగతి : మార్చి 19వ తేదీ వరకు అసెంబ్లీ సమావేశాలను నిర్వహించాలని బీఏసీ నిర్ణయించింది.. మొత్తంగా 15 వర్కింగ్ డేస్ లో సమావేశాలు జరగనున్నాయి.. అవసరం అయితే మరో రెండు రోజులు పొడిగించాలని బీఏసీలో నేతలు అభిప్రాయపడ్డారు.. వారానికి ఐదు రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి.. ఏపీ అసెంబ్లీ సమావేశాలు గవర్నర్ ప్రసంగంతో సోమవారం ప్రారంభం అయ్యాయి.. అనంతరం సభ మంగళవారానికి వాయిదా పడింది. సభానంతరం బిఎసి సమావేశమై సమావేవ తేదీలపై చర్చించింది. స్పీకర్ అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన బిఎసి జరిగింది. సిఎం చంద్రబాబు తదితరులు హాజరయ్యారు. సభను వచ్చే నెల 19 వరకు జరపాలని బీఏసీ లో నిర్ణయించారు.. అవసరం అయితే మరో రెండు రోజులు పాటు రిజర్వ్ లో ఉంచారు.

# పట్టు గొడుగులు విరాళం

మహానంది, ఫిబ్రవరి 24, ఆంధ్ర ప్రగతి :
మహానందిలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా.. వాహన సేవలకు అవసరమైన పట్టుతో తయారు చేసిన గొడుగులు దాతలు బహుకరించినట్లు ఈఓ శ్రీనివాసరెడ్డి తెలిపారు. గోపవరం గ్రామానికి చెందిన సంగా లక్ష్మి కాంతరెడ్డి, మాధవి, కుశాల్ రెడ్డి కుటుంబ సభ్యులు సోమవారం నూతన పట్టు గొడుగులను ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్. శ్రీనివాసరెడ్డికి భక్తితో సమర్పించారు. దాతలను ఆలయ అధికారులు అభినందించారు.



## ఫైబర్ నెట్ వివాదంలో అనూహ్య మలుపులు..

# క్రమశిక్షణ లేకపోతే శిక్షే..

ఫిబ్రవరి 24, ఆంధ్ర ప్రగతి :

ఏపీ ఫైబర్ నెట్ వివాదంలో అనూహ్య మలుపులు చోటుచేసుకున్నాయి. ఎండీ దినేష్ కుమార్ పై చైర్మన్ జీవీ రెడ్డి బహిరంగ విమర్శలు చేసిన తర్వాత ప్రభుత్వం ఈ వివాదంపై సీరియసుగా ఫోకస్ చేసింది. మంత్రి బీవీ జనార్దన్ రెడ్డిని రంగంలోకి దింపి వాస్తవాలు తెలుసుకోవాలని ఆదేశించింది. ఇక మరోవైపు ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన లేకపోవడంతో చైర్మన్ జీవీ రెడ్డి రాజీనామా చేశారు. అయితే ఆయన రాజీనామాను తక్షణం ఆమోదించిన ప్రభుత్వం, ఆ వెంటనే ఎండీ దినేష్ కుమార్ పైనా బదిలీ వేటు వేసింది. దీంతో ప్రభుత్వం, పార్టీ ఎక్కడైనా క్రమశిక్షణ కట్టుతప్పితే చర్యలు తప్పవనే సంకేతాలు పంపింది కూటమి ప్రభుత్వం.. ఫైబర్ నెట్ వివాదానికి ఏపీ ప్రభుత్వం ముగింపు పలికింది. చైర్మన్, ఎండీ మధ్య విభేదాలు రచ్చకెక్కడంతో ఆ ఇద్దరినీ బాధ్యతల నుంచి తప్పించింది. ముందుగా టీడీపీ సభ్యత్వానికి, చైర్మన్ పదవికి జీవీ రెడ్డి రాజీనామా చేశారు. అయితే ఆయనను బుజ్జగించే ప్రయత్నాలు జరుగుతాయనే చర్చ జరుగుతుండగానే ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. జీవీ రెడ్డి రాజీనామాను తక్షణం ఆమోదించి ఆయనను బాధ్యతల నుంచి రిలీవ్ చేసింది. మరోవైపు సీఎం చంద్రబాబుకు అందిన నివేదిక ప్రకారం ఎండీ దినేష్ కుమార్ ను సైతం బదిలీ చేసింది. ఆయనకు ఎక్కడా



పోస్టింగు ఇవ్వకుండా జీఏడీలో రిపోర్టు చేయాలని ఆదేశించింది. ఈ వివాదం ద్వారా ప్రభుత్వం పరువు తీశారని ఇద్దరిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సీరియస్ అయ్యారు. ఆయన ఆగ్రహ ఫలితమే చైర్మన్ రాజీనామా చేయాల్సిరాగా, ఎండీపై వేటు పడిందని అంటున్నారు. ఈ చర్య పార్టీలో మిగిలిన నాయకులు, ప్రభుత్వ అధికారులకు ఓ హెచ్చరికగా చెబుతున్నారు. అధికారం ఉంది కదా అని ఇష్టానుసారం మాట్లాడతామంటే కుదరదని పార్టీ వర్గాలకు సంకేతాలు పంపడంతోపాటు గత ప్రభుత్వ నిర్వాకానికి కొనసాగింపుగా పనిచేస్తామంటే సహించేది లేదని అధికార వర్గాలను హెచ్చరించినట్లైంది. ఈ చర్యల ద్వారా ఫైబర్ నెట్ వివాదానికి ప్రభుత్వం ముగింపు పలికింది.

# వివాదంలో ఢిల్లీ సీఎం రేఖా గుప్తా?

**ఢిల్లీ :** సీఎం రేఖా గుప్తా వివాదంలో చిక్కుకున్నారా? అంటే అవుననే అంటున్నారు ప్రతిపక్ష ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను సీఎం రేఖా గుప్తా అవమానించారని ఆరోపిస్తున్నారు. ఇంతకీ ఢిల్లీ ముఖ్యమంత్రి కార్యాలయంలో ఏం జరిగింది?

ఢిల్లీ సీఎం కార్యాలయంలో బీజేపీ ప్రభుత్వం స్వాతంత్ర్య సమరయోధులైన అంబేద్కర్, భగత్ సింగ్ ఫొటోల్ని తొలగించిందని, ఆ ఫొటోల స్థానంలో మహాత్మా గాంధీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్రమోదీ ఫొటోలను ఉంచినట్లు ఆప్ నేతలు ఆరోపణలు చేస్తున్నారు. ఆప్‌నేత, ఢిల్లీ మాజీ సీఎం అతిషీ మర్లేనా ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి కార్యాలయంలో ఫొటోల్ని పోస్ట్ చేశారు. ఆ సోషల్ మీడియా పోస్ట్‌లో తాను సీఎంగా ఉన్న సమయంలో అంబేద్కర్, భగత్ సింగ్ ఫొటోలు ఉన్నాయని, నూతన సీఎంగా బాధ్యతలు చేపట్టిన రేఖాగుప్తా ఆ ఫొటోల్ని తొలగించి వాటి స్థానంలో రాష్ట్రపతి, ప్రధాని ఫొటోలు పెట్టారని పేర్కొన్నారు. ఇదే అంశంపై అతిషీ మర్లేనా మీడియాతో మాట్లాడారు. బీజేపీ దళిత వ్యతిరేకి. తాజాగా,ఘటనతో ఆధారాలతో సహా భయట పడింది. తమ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సీఎంగా



ఉన్నప్పుడు ఢిల్లీ ప్రభుత్వ కార్యాలయాల్లో భగత్ సింగ్,అంబేద్కర్ ఫొటోలు పెట్టేలా ఆదేశాలు జారీ చేశారు. అధికారంలోకి వచ్చిన బీజేపీ యాంటీ దళిత్ ఎజెండాతో ముందుకు సాగుతుంది. అంబేద్కర్,భగత్ సింగ్ ఫొటోల్ని తొలగించిందని విమర్శలు గుప్పించారు.

**ఆప్‌కు భయం పట్టుకుంది**

ఆ ఆరోపణల్ని సీఎం రేఖాగుప్తా స్పందించారు. తన కార్యాలయంలో అంబేద్కర్, భగత్ సింగ్ ఫొటోలు ఉన్నాయంటూ ఆప్ చేస్తున్న ఆరోపణల్ని ఖండించారు. నేటి నుంచి మూడు రోజుల పాటు ఢిల్లీ అసెంబ్లీ సమావేశాలు కొనసాగనున్నాయి. ఈ అసెంబ్లీ సమావేశాల్లో నాడు పెండింగ్‌లో ఉన్న 14 కాగ్ నివేదికలను సభలో ప్రవేశపెడతామని ఆదివారం సీఎం రేఖాగుప్తా ప్రకటించారు. ఆ ప్రకటనకు ఆప్ భయపడిందని, ప్రజల్ని మభ్య పెట్టేలా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని మండిపడ్డారు. మీరెన్ని డైవర్షన్ పాలిటిక్స్ చేసినా.. కాగ్ నివేదికపై అసెంబ్లీలో చర్చ జరిగి తీరుతుందన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయంలో ప్రభుత్వ అధిపతి ఫొటో పెట్టకూడదా? దేశ రాష్ట్రపతి ఫొటో పెట్టకూడదా? జాతిపిత గాంధీజీ ఫొటో పెట్టకూడదా? భగత్ సింగ్, అంబేద్కర్ మన మార్గదర్శకులు. అందుకే ఢిల్లీ ముఖ్యమంత్రిగా, ప్రభుత్వ అధిపతిగా, మేం వారి ఫొటోలు పెట్టేందుకు స్థలం కేటాయించాం. ఆప్ నేతలు చేస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పడం నా పని కాదు.నేను ప్రజలకు జవాబుదారీగా ఉంటానని స్పష్టం చేశారు.

# నేపాల్‌కు 10 లక్షలమంది భారతీయులు

మహాశివరాత్రి.. 'హరహర మహాదేవ..శంభో శంకర' అంటూ శివనామస్మరణలతో మారుమోగనున్న శివాలయాలు. భక్తిపావశ్యంలో శివభక్తులు మునిగితేలే వేళ.. నేపాల్‌లోని పశుపతినాథ్ ఆలయానికి లెక్కకుమించినంతమంది భారతీయులు తరలివెళ్లనున్నారు. మహాశివరాత్రి సందర్భంగా నేపాల్‌లోని పశుపతినాథ్ ఆలయాన్ని సందర్శించేందుకు భారత్ నుంచి సుమారు పది లక్షల మంది భక్తులు తరలివెళు తున్నారు. భాగమతి నది ఒడ్డున ఉన్న ఐదవ శతాబ్దపు ఈ ఆలయంలో శివరాత్రి పూజలు నిర్వహించేందుకు నాలుగువేల మంది సాధువులతో పాటు, వేలాదిమంది భక్తులు తరలివస్తున్నారని పశుపతినాథ ఆలయ ట్రస్ట్ అధికారులు తెలిపారు. మహాశివరాత్రి నిర్వహణకు సన్నాహాలు పూర్తయ్యాయని పశుపతి ట్రస్ట్ ప్రతినిధి తెలిపారు. శివరాత్రి రోజున భక్తుల భద్రతకు 10 వేల మంది భద్రతా సిబ్బందిని నియమించారు. అలాగే 5,000 మంది స్వచ్ఛంద సేవకులను భక్తులకు సేవలు అందించనున్నారు. మహాశివరాత్రి నాడు తెల్లవారుజామున 2.15 గంటలకు పశుపతినాథ్ ఆలయం తెరుచుకుంటుందని, ఆలయంలోని నాలుగు ద్వారాల నుండి భక్తులు మహాశివలింగాన్ని దర్శనం చేసుకునేందుకు అవకాశం ఉందని ఆలయ అధికారులు తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో మద్యం, మాంసం, చేపల అమ్మకం, వినియోగాలను నిషేధిస్తూ ఖాట్మండు జిల్లా పరిపాలన కార్యాలయం నోటీసు జారీ చేసింది. సోమవారం నుండి గురువారం వరకు ఈ నిషేధం అమలులో ఉంటుంది. దీనిని ఉల్లంఘించిన వారిపై చట్టపర మైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. హిమాలయాలు శివుని నివాసమని హిందువులు



ప్రగాఢంగా నమ్ముతారు. నేపాల్‌లో పెద్ద సంఖ్యలో శైవులు ఉన్నారు. వీరు శివుణ్ణి ప్రధానంగా ఆరాధిస్తుంటారు.

### అంబేద్కర్, భగత్ సింగ్ ఫోటోల రగడ..
### ఢిల్లీ అసెంబ్లీలో తొలిరోజే హైడ్రామా

**న్యూఢిల్లీ:** బీజేపీ ఢిల్లీలో అధికారంలోకి వచ్చాక సోమవారం మొదలైన తొలి అసెంబ్లీ సమావేశాల మొదటిరోజే సభలో హైడ్రామా చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి డాక్టర్ బీఆర్ అంబేద్కర్, షహీద్ భగత్ సింగ్ ఫోటోలను తొలగించారంటూ ఆమ్ ఆద్మీ పార్టీ విపక్ష నేత అతిషి ఆరోపించారు. బీజేపీ దళిత వ్యతిరేక పార్టీ అని మరోసారి రుజువైందని అన్నారు. దీంతో అధికార పార్టీ సభ్యులు అభ్యంతరం తెలిపారు. అతిషికి మద్దతుగా విపక్ష సభ్యులు సైతం నిరసకు దిగడంతో ఉభయ పక్షాల మధ్య తీవ్ర వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి. సభలో ఉద్రిక పరిస్థితులు తలెత్తడంతో



స్పీకర్ విజేందర్ గుప్తా జోక్యం చేసుకుని విపక్ష నేతలను మందలించారు. ఇది కర్టెసీ అడ్రెస్ అని, దీనిని రాజకీయ వేదక చేయవద్దని కోరారు. సభ సజావుగా సాగాలని విపక్షాలు కోరుకోవడం లేదని, సభా కార్యక్రమాలను అడ్డుతగిలే ఉద్దేశంతో వచ్చినట్టు కనిపిస్తోందని అన్నారు. సభ గౌరవాన్ని కాపాడాలని సూచించారు. అధికార, విపక్ష సభ్యులు వెనక్కి తగ్గకపోవడంతో సభను 15 నిమిషాల పాటు స్పీకర్ వాయిదా వేశారు.

**సీఎం స్పందనిదే..**

సీఎం కార్యాలయం నుంచి అంబేద్కర్, భగత్ సింగ్ ఫోటోలు తొలగించారంటూ విపక్షం చేసిన ఆరోపణను ముఖ్యమంత్రి రేఖాగుప్తా తిప్పికొట్టారు. అంబేద్కర్, భగత్ సింగ్‌ను అడ్డుపెట్టుకుని తమ అవినీతిని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారంటూ ఆప్‌ను విమర్శించారు. ప్రభుత్వాధిపతుల ఫోటోలు పెట్టవద్దా? దేశ రాష్ట్రపతి ఫోటో ఉంచొద్దా? జాతిపిత గాంధీజీ ఫోటో పెట్టవద్దా? అని ప్రశ్నించారు. అంబేద్కర్, భగత్ సింగ్ ఎంతో గౌరవనీయులని, దేశానికి మార్గ నిర్దేశకులని అన్నారు. వారికి కూడా కార్యాలయంలో చోటు ఉంటుందన్నారు. "ఈ గది (సీఎం కార్యాలయం) ఢిల్లీ సీఎం గది. వాళ్లకి సమాధానం చెప్పడం నా పని కాదు. నేను ప్రజలకు జవాబుదారీని" అని అన్నారు.

### ఏఐ కంటే మానవ మేధ గొప్పది

ఇప్పుడు దాదాపు ప్రతి రంగాన్ని ఏఐ (కృత్రిమ మేధ) టెక్నాలజీ శాసించే పరిస్థితి నెలకొంది. ఏఐతో పనులు సులువుగా నెరవేరుతుండడంతో, ప్రభుత్వాలు సైతం ఈ దిశగా అడుగులు వేస్తున్నాయి. అయితే, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేకని ఆలోచనలు మరోలా ఉన్నాయి. మీరు ప్రపంచంలోని ఏఐలు అన్నింటినీ తీసుకురండి... కానీ ఐదుగురు మనుషులు కలిసి పనిచేసిన దాంతో సమానం కాదు అని అన్నారు. ఏఐ కంటే మానవ మేధ గొప్పదని మీరే అంటారు అని వ్యాఖ్యానించారు. బొత్తిగా తెలియని సాంకేతిక నైపుణ్యాల కోసం పాకులాడడం కంటే, ఏఐ ప్రతిఫలించలేని స్వీకరణ సామర్థ్యాలను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ఏఐ ఎంతో యాంత్రికమైన వ్యవస్థ అని, ఇది మానవ శక్తిని పూర్తిగా భర్తీ చేయలేదని అభిప్రాయపడ్డారు. టెక్నాలజీ ఎంత అభివృద్ధి చెందినా, మనిషికి మాత్రమే సాధ్యమైన అంశాలు కొన్ని ఉంటాయని... పరస్పర సహకారం, సృజనాత్మకత, సానుభూతి, నాయకత్వం వంటి విషయాల్లో మానవ శక్తిని ఏఐ అధిగమించలేదని నందన్ నీలేకని వివరించారు. ఏఐ ఎంత యాంత్రికంగా మారుతుందో, మానవ గుణాలు అంత విలువైనవిగా మారతాయని పేర్కొన్నారు. ఏఐ ఎప్పుడూ సృష్టించలేదని, కేవలం అనుకరిస్తుందని నందన్ నీలేకని ఒక్క మాటలో తేల్చేశారు.

### మార్చి 30 కల్లా బీజేపీకి కొత్త అధ్యక్షుడు



**న్యూఢిల్లీ:** మార్చి 30వ తేదీలోగా బీజేపీకి కొత్త జాతీయ అధ్యక్షుడు రానున్నారు. పార్టీ రాష్ట్ర విభాగాల్లో ఎన్నికలు పూర్తికాగానే జాతీయ అధ్యక్షుడి ఎన్నికలు నిర్వహిస్తారు. జేపీ నడ్డా వారసుడిగా పార్టీ కొత్త జాతీయ అధ్యక్షుడి ఎన్నిక జనవరిలో జరగాల్సి ఉండగా, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు, పెండింగ్‌లో ఉన్న బీజేపీ రాష్ట్ర విభాగాల ఎన్నికలు కారణంగా అది వాయిదా పడుతూ వచ్చింది. పార్టీ రాజ్యాంగం ప్రకారం సగానికి సగం రాష్ట్ర విభాగాలకు ఎన్నికలు జరక్క ముందే జాతీయ అధ్యక్షుడి ఎన్నికల చేపట్టరాదు. ప్రస్తుతం 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలకు గాను 12 చోట్ల ఎన్నికలు పూర్తయ్యాయి. రాబోయే కొద్దివారాల్లో ఆరు రాష్ట్రాల్లో బీజేపీ ఎన్నికలు నిర్వహించే వీలుంది. జేపీ నడ్డా తొలుత 2019 జూన్ 17న పార్టీ వర్కింగ్ నేషనల్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టి 2020 జనవరి 20 వరకూ కొనసాగారు. 2020 జనవరి 20న పార్టీ 11వ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికై అప్పటి నుంచి పదవిలో కొనసాగుతున్నారు. బీజేపీ తొలి అధ్యక్షుడిగా అటల్ బిహారీ వాజ్‌పేయి 1980 నుంచి 1986 వరకూ పనిచేశారు. లాల్ కృష్ణ అద్వాణి పలుమార్లు పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు. 1986-1990, 1993-1998, 2004-2005 వరకూ ఆయన ఆ పదవిలో కొనసాగారు. మురళీ మనోహర్ జోషి 1991 నుంచి 1993 వరకూ, కుషబావు థాకరే 1998 నుంచి 2000 వరకూ, బంగారు లక్ష్మణ్ 2000-2001, కె జానా కృష్ణమూర్తి 2001-2002, ఎం వెంకయ్యనాడు 2002-2004, రాజ్‌నాథ్ సింగ్ 2005-2009, 2013-2014, నితిన్ గడ్కరి 2010-2013, అమిత్‌షా 2014-2017, 2017-2020 వరకూ పనిచేశారు. జేడీ నడ్డా 2020 నుంచి పార్టీ అధ్యక్షుడి పదవిలో కొనసాగుతున్నారు.

### దగ్గరవుతున్న థాకరేలు..
### పెళ్లి వేడుకలో మళ్లీ కలుసుకున్న సోదరులు



**ముంబై:** రాజకీయంగా విడిపోయిన కజిన్ బ్రదర్స్ శివసేన చీఫ్ ఉద్ధవ్ థాకరే మహారాష్ట్ర నవనిర్మాణ సేన చీఫ్ రాజ్ థాకరే మరోసారి కలుసుకున్నారు. ముంబైలోని అంధేరిలో ఆదివారంనాడు జరిగిన ప్రభుత్వ అధికారి మహేంద్ కల్యాణ్కర్ కుమారుడి వివాహానికి వీరిరువురూ హాజరయ్యారు. ఉద్ధవ్ థాకరే, ఆయన భార్య రష్మిని రాజ్ థాకరే కలుసుకోవడంతో ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుంటూ అహ్లాదంగా కనిపించారు. గత రెండు నెలల్లో పెళ్లి వేడుకల్లో థాకరే సోదరులు కలవడం ఇది మూడోసారి. దీంతో వీరి కలయికకు రాజకీయ ప్రాధాన్యం ఉండవచ్చంటూ ఊహాగానాలు వెలువడుతున్నాయి. కొద్దికాలంగా ఇటు అధికార మహాయుతి, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడి (ఎంవీఏ)లో లుకలుకలు మొదలయ్యాయనే ప్రచారం జరుగుతోంది. కూటముల్లో చీలకలు అనివార్యం కావచ్చని చెబుతున్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు కూడా జరగనుండటం, ఆయా పార్టీలు సొంతంగా బరిలోకి దిగుతామని ప్రకటిస్తు్ను క్రమంలో థాకరే సోదరులు ఇటీవల వరుస కార్యక్రమాల్లో కలుస్తుండటం పలు ఊహాగానాలకు దారితీస్తోంది. ఇద్దరు సోదరులు తిరిగి చేతులు కలుపుతారనే ప్రచారం జరుగుతోంది. అవిభక్త శివసేనను 2005లో రాజ్‌థాకరే విడిచిపెట్టాడు. 2006లో సొంతంగా ఎంఎన్ఎస్ పార్టీని స్థాపించారు. గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎంవీఏలో భాగస్వామిగా ఉన్న శివసేన (యూబీటీ) 20 సీట్లు గెలుచుకోగా, ఎంఎన్ఎస్ ఒక్క సీటు కూడా దక్కించుకోలేకపోయింది. రాజ్‌థాకరే కుమారుడు కూడా ఓటమి చవిచూశాడు. ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసేందుకు శివసేన (యూబీటీ) ఇప్పటికే నిర్ణయం తీసుకోగా, రాజ్‌థాకరేను ఎంఎన్ఎస్ కలుపుకొని వెళ్తుందా, కలిసి పనిచేసేందుకు ఇద్దరు సోదరులు ముందుకు వస్తారా అనేది రాజకీయ వర్గాల్లో ఆసక్తిని పెంచుతోంది.

### మహాకుంభమేళాపై సోషల్ మీడియాలో
### తప్పుదారి పట్టించే కంటెంట్.. కేసులు నమోదు



**ఇంటర్నెట్ డెస్క్:** మహాకుంభమేళాపై తప్పుదారి పట్టించే కంటెంట్‌ను సోషల్ మీడియాలో పెట్టిన వారిపై కేసులు నమోదు చేసినట్టు మహాకుంభ్ డీఐజీ వైభవ్ కృష్ణ తెలిపారు. మొత్తం 140 సోషల్ మీడియా హ్యాండిల్స్‌పై 13 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్టు వెల్లించారు. ఇక రాబోయే మహా శివరాత్రి పండుగకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు కూడా ఆయన వెల్లడించారు. మహాకుంభ ప్రాంతంలో ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ఎంత పెద్ద జన సందోహానికైనా తాము పూర్తిస్థాయి సన్నద్ధతతో ఉన్నట్టు భరోసా ఇచ్చారు. ఇక కుంభమేళా సందర్భంగా ఆదివారం నాటి వరకూ త్రివేణి సంగమంలో దాదాపు 62 కోట్ల మంది పుణ్య స్నానాలు చేశారని ప్రభుత్వం ఓ ప్రకటనలో పేర్కొంది. ఇక ప్రయాణికుల రద్దీ నిర్వహణ కొరకు అధికారులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. అయోధ్య ధామ్ రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల భద్రత కోసం పలు చర్యలు తీసుకున్నారు. ఇక వచ్చే మహాశివరాత్రికి కూడా భారీగా భక్తజన సందోహం మహాకుంభ్‌కు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. శివరాత్రి రోజు స్నానాలకు సంబంధించి మహాకుంభ ప్రాంతంలో భారీ ఏర్పాట్లు చేశారు. అదనపు భద్రతా సిబ్బందిని నియమించాము. అన్ని చోట్ల బారికేడ్లు ఏర్పాటు చేశాము. పుణ్యస్నానికి కొచ్చిన ప్రయాణికులు వేచి చూసేందుకు హెూల్డింగ్ ఏరియా కూడా సిద్ధం చేశాము" అని తెలిపారు. రద్దీ కారణంగా అవాంఛిత ఘటనలు జరగకుండా రైళ్లకు సంబంధించి ఎక్కడిక్కడ అనౌన్స్‌మెంట్లు వినిపించేలా స్పీకర్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

# ఊర మాస్ పోలీస్‌గా నాని!

## ‘హిట్-3’ టీజర్ విడుదల..




నేచురల్ స్టార్ నాని పుట్టినరోజు సందర్భంగా ఆయన హీరోగా నటిస్తున్న కొత్త సినిమా హిట్-3 టీజర్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. నాని సరసన శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ క్రైమ్ థ్రిల్లర్ మే 1న విడుదల కానుంది. తాజాగా విడుదలైన టీజర్‌లో ఊహించని షాకులు బోలెడిచ్చారు. శ్రీనగర్ నేపథ్యంలో ఈ కథ ఉంటుందని టీజర్ చూస్తే తెలుస్తోంది. అక్కడ జరిగే వరుస హత్యలు.. పోలీస్ ఆఫీసర్ అర్జున్ సర్కార్ వాటిని ఎలా ఛేదించాడు అనే కోణంలో ఈ సినిమా ఉండనుంది. ఊర మాస్ పోలీస్ గా నాని భయంకరంగా ఉన్నాడు. రావు రమేశ్ లాంటి ఒకరిద్దరిని తప్ప ఇతర పాత్రధారులను రివీల్ చేయకుండా టీజర్ కట్ చేశారు. మిక్కీ జె మేయర్ బీజీఎం మరో స్థాయిలో ఉంది. మొత్తానికి ‘హిట్ 3 ది థర్డ్ కేస్’ ఆషామాషీగా ఉండదని మాత్రం అర్థమైపోయింది. ఇంతకుముందు నాని నటించిన ‘దసరా’ సినిమా కంటే చాలా తక్కువనిపించే స్థాయిలో ‘హిట్ 3’ విజువల్స్ ఒళ్లు గగుర్పొడిచేలా ఉన్నాయి. ‘హిట్’ యూనివర్స్‌లో భాగంగా దర్శకుడు శైలేశ్ కొలను మరోసారి మోస్ట్ వయొలెంట్ కథతో వస్తున్నారు.

# ‘హరిహర వీరమల్లు’ రెండో పాట

## మనసులు ‘కొల్లగొట్టడం’ పక్కా!




పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా క్రిష్ జాగర్లమూడి, జ్యోతి కృష్ణ సంయుక్తంగా తెరకెక్కిస్తోన్న భారీ చిత్రం ‘హరిహర వీరమల్లు’. ఇప్పటికే ఈ సినిమా నుంచి గ్లింప్స్, ఒక సాంగ్ రిలీజ్ చేయగా ఈరోజు రెండో పాటను విడుదల చేశారు. ‘కొల్లగొట్టినాదిరో’ అంటూ సాగే పాటను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. కోర కోర మీసాలతో కొదమ కొదమ అడుగులతో... అంటూ వీరమల్లుని పొగుడుతూ సాగింది ఈ పాట. మంచి మాస్ బీట్ తో సాంగ్ అదిరిపోయింది. ఆస్కార్ అవార్డు గ్రహీత, ప్రముఖ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి అందించిన బాణీలకు చంద్రబోస్ సాహిత్యం అందించారు. మంగ్లీ, రాహుల్ సిప్లిగంజ్, రమ్య బెహరా, యామిని ఘంటసాల ఈ పాటను ఆలపించారు. ఏఎం రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ బ్యానర్ పై ఏ.దయాకర్ రావు భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రంలో పవన్ సరసన కథానాయికగా నిధి అగర్వాల్ నటిస్తున్నారు. పవన్ చారిత్రాత్మక యోధుడిగా నటిస్తున్న ఈ సినిమాలో బాబీ డియోల్, నర్గీస్ ఫక్రీ, నోరా ఫతేహి లాంటి బాలీవుడ్ స్టార్స్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. కాగా, ‘హరిహర వీరమల్లు’ చిత్రానికి అత్యధిక భాగం క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించిన విషయం తెలిసిందే. ఇంకా చిత్రీకరణ మిగిలుండగానే క్రిష్ ఈ ప్రాజెక్టు నుంచి తప్పుకున్నారు. దాంతో ఆయన స్థానంలో ఈ చిత్ర నిర్మాత ఏఎం రత్నం తనయుడు జ్యోతికృష్ణ దర్శకత్వ బాధ్యతలు చేపట్టారు. ‘హరిహర వీరమల్లు’ చిత్రం మార్చి 28న వరల్డ్ వైడ్ గా థియేటర్లలో సందడి చేయనుంది.

# అనుపమ ఫ్యాన్స్ అప్సెట్ లో?



మలయాళ భామ మలయాళ భామ అనుపమ పరమేశ్వరన్ టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ క్రేజ్ తెచ్చుకోవాల్సిన రేంజ్ ఉన్నా కూడా ఆమె ఆ రేంజ్ లో వెళ్లలేకపోయింది. చేస్తున్న సినిమాలు కూడా ఆమె స్థాయికి తగినవి కాదని కూడా ఆమె ఫ్యాన్స్ ఫీలవుతున్నారు. అనుపమ కెరీర్ స్టార్టింగ్ లోనే మంచి సినిమాలు చేసింది. అంతేకాదు అప్పట్లో కాస్త బొద్దుగా కనిపించిన అమ్మడు ఆడియన్స్ ని ఆకట్టుకుంది. ఐతే స్లిమ్ గా అవ్వాలన్నది తన ఆలోచనో లేదా ఎవరైనా సలహా ఇచ్చారో కానీ అమ్మడు ఎప్పుడైతే స్లిమ్ గా మారిందో ఆమెకు ఛాన్స్ లు కూడా కరువయ్యాయి. ఆశించిన పాత్రలు రాక చేసేది ఏమి లేక వచ్చిన సినిమాలనే చేస్తుంది అనుపమ. తెలుగులో రవితేజ లాంటి స్టార్స్ తో ఛాన్స్ అందుకున్నా లక్ కలిసి రాలేదు. ఇక తమిళ్ లో అమ్మడు యువ హీరోల సరసన నటిస్తుంది. లేటెస్ట్ గా ప్రదీప్ రంగనాథన్ తో డ్రాగన్ సినిమాలో నటించింది అనుపమ. అందులో అనుపమ ఫస్ట్ హాఫ్ వరకు హీరోయిన్ గా కనిపించినా సెకండ్ హాఫ్ అది సపోర్టింగ్ రోల్ లా అనిపిస్తుంది. అనుపమతో పాటు ఈ సినిమాలో నటించిన కయదు లోహర్ స్క్రీన్ ని ఎట్రాక్ట్ చేసింది. అనుపమ ఈ పాత్రలో కనిపించి తన ఖాతాలో ఒక సినిమా పడేలా చేసుకుంది కానీ ఆమె ఫ్యాన్స్ మాత్రం ఆమెను ఇలా చూడాలని అనుకోవట్లేదు. ప్రేమం, అ ఆ సినిమాల్లో అనుపమ రేంజ్ వేరని అంటున్నారు. మళ్లీ తన లుక్ మార్చే విషయం పక్కన పెడితే అనుపమ ఇక మీదట ఎంచుకునే పాత్రల్లో అయినా బెటర్ మెంట్ ఉండాలని కోరుతున్నారు. ఐతే ఎలాంటి అవకాశాలు లేని టైం లో వచ్చిన ఏ ఛాన్స్ అయినా చేయాలని అనిపిస్తుంది. ఐతే అనుపమ తన ఫ్యాన్స్ అందరు తనని క్లాస్ గా ఉండాలని కోరుతుంటే అమ్మడు మాత్రం అసలు వాటిని పట్టించుకోకుండా వచ్చిన పాత్రలను చేస్తుంది. అనుపమ లో ఈ మార్పు ఆమె కెరీర్ కు ప్లస్ అవుతుందో లేదో చూడాలి. డ్రాగన్ సినిమా సక్సెస్ అయినా అనుపమ ఫ్యాన్స్ మాత్రం అప్సెట్ లో ఉన్నారు. మరి ఇక మీదట అయిన అనుపమ తన ఫ్యాన్స్ గురించి కాస్త పట్టించుకుంటే బాగుంటుందని అనిపిస్తుంది.




# మైత్రీతో చేతులు కలిపిన ప్రదీప్!

మైత్రీ మూవీ మేకర్స్ ప్రస్తుతం టాలీవుడ్ లోనే అగ్ర నిర్మాణ సంస్థ గా పేరు సంపాదించుకుంది. మహేష్ బాబు హీరోగా వచ్చిన శ్రీమంతుడు మూవీతో ఇండస్ట్రీకి పరిచయమైన మైత్రీ నిర్మాతలు అతి తక్కువ కాలంలోనే మంచి అభిరుచి ఉందని నిరూపించుకున్నారు. మైత్రీ నుంచి సినిమా వస్తుందంటే అందరి దృష్టి ఆ సినిమాపైనే ఉండే స్థాయికి ఆ నిర్మాణ సంస్థ ఎదిగింది. దాదాపు టాలీవుడ్ లోని అగ్ర హీరోలందరితో సినిమాలు చేసిన మైత్రీ మూవీ మేకర్స్ ఇటీవలే పుష్ప2 తో భారీ బ్లాక్ బస్టర్ ను అందుకుంది. పుష్ప2 తర్వాత మైత్రీ స్థాయి మరింత పెరిగిందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. కేవలం తెలుగులోనే కాకుండా తమిళ, హిందీ భాషల్లో కూడా మైత్రీ సంస్థ సినిమాలను నిర్మిస్తుంది. ఇందులో భాగంగానే మైత్రీ సంస్థ ఓ బైలింగువల్ సినిమాను ప్లాన్ చేసినట్టు తెలుస్తోంది. లవ్ టుడే, డ్రాగన్ సినిమాలతో మంచి హిట్లు అందుకున్న ప్రదీప్ రంగనాథన్ హీరోగా మైత్రీ మూవీ మేకర్స్ ఓ సినిమా చేయనుందని మొన్నీ మధ్య వార్తలొచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడా విషయాన్ని డ్రాగన్ ప్రమోషన్స్ లో భాగంగా స్వయంగా ప్రదీపే వెల్లడించాడు. ఓ కొత్త దర్శకుడు ఈ సినిమాకు దర్శకత్వం వహించనున్నట్టు ప్రదీప్ తెలిపాడు. ఇప్పటికే 20 రోజుల షూటింగ్ కూడా పూర్తి చేసుకున్న ఈ సినిమా తెలుగు, తమిళ భాషల్లో రూపొందనుంది. ఈ కథ చాలా బాగా వచ్చిందని, త్వరలోనే అఫీషియల్ గా ఈ ప్రాజెక్టు అనౌన్స్ కానుందని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మైత్రీ ఇప్పటికే తమిళంలో అజిత్ తో గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాను తీస్తుండగా, హిందీలో సన్నీ డియోల్ తో జాత్ ను నిర్మిస్తోంది. పాన్ ఇండియా హీరో, పాన్ ఇండియా డైరెక్టర్ లాగా మైత్రీ మూవీ మేకర్స్ తమ బ్యానర్ ను పాన్ ఇండియా స్థాయిలో నిలబెట్టాలనే ధ్యేయంతోనే ఇలా అన్ని భాషల్లో సినిమాలను చేస్తున్నట్టున్నారు నిర్మాతలు.

# స్వీటీ అనుష్క స్టన్నింగ్ మేకోవర్

స్వీటీ శెట్టి అలియాస్ అనుష్క శెట్టి పరిచయం అవసరం లేదు. అరుంధతి, భాగమతి, బాహుబలి 1, 2 చిత్రాల్లో అద్భుత నటనతో ఆకట్టుకున్న అనుష్కకు బాషతో సంబంధం లేకుండా అన్నిచోట్లా అభిమానులు ఉన్నారు. ఈ బ్యూటీ చివరిగా మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టిఅనే చిత్రంలో నటించింది. ఆ తర్వాత ఘాటి అనే థ్రిల్లర్ చిత్రంలోను నటిస్తూ బిజీగా ఉంది. ఇటీవలే విడుదలైన ఘాటి గ్లింప్స్ ఆకట్టుకుంది. ఇందులో ఊచ కోత కోసే అందమైన పల్లెటూరి అమ్మాయిగా అనుష్క నటిస్తోంది. అనుష్క గిరిజన యువతిగా నటించింది. శత్రువుల పీకలు కోసేంత ధైర్యవంతురాలైన యువతిగా అనుష్క నటిస్తోందని పోస్టర్లు టీజర్ వెల్లడించాయి. ఘాటి చిత్రంలో మునుపటిలా స్మార్ట్ లుక్ తో కనిపిస్తోంది. అదే రూపంతో ఇప్పుడు అనుష్క ఫోటోషూట్లు ఇంటర్నెట్ లో వైరల్ అవుతున్నాయి. తాజాగా అనుష్క సరికొత్త మేకోవర్ కి సంబంధించిన ఫోటోలు అందుబాటులో ఉన్నాయి. వీటిలో స్వీటీ శెట్టి ఎంతో సింపుల్ గా కనిపిస్తున్నా యూత్ హృదయాల్లో గిలిగింతలు పెడుతోంది. జేజమ్మ ఎంతో ముచ్చటగా కనిపిస్తోంది. సింపుల్ పంజాబీ దుస్తుల్లో అందమైన ఎక్స్ ప్రెషన్స్, స్మైలీ లుక్ తో అందరి దృష్టిని ఆకర్షించింది. ముఖ్యంగా స్వీటీ ఫేస్ లో నవ్వు, ఆ నుదిటిన తిలకం బొట్టుతో ఎంతో బ్యూటిఫుల్ గా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ కొత్త లుక్ యూత్ సామాజిక మాధ్యమాల్లోకి దూసుకెళుతోంది.



# యూసఫ్ గూడలో ముమైత్ ఖాన్ అకాడమీ...

‘ఇప్పటికింకా నా వయస్సు నిండా పదహారే’ అంటూ ఐటమ్ సాంగ్‌కు స్టెప్పులేసి యువతను ఉర్రూతలూగించిన ముమైత్ ఖాన్ గురించి సినీ ప్రేక్షకులకు ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. సినిమాల్లో పలు పాత్రల్లో కూడా నటించి టాలీవుడ్‌లో మంచి క్రేజ్ సంపాదించుకున్న ముమైత్ ఖాన్ కొంతకాలంగా సినిమాలకు దూరంగా వున్నారు.



చాలా రోజుల తర్వాత ఇప్పుడు మరో రంగంలో అడుగుపెడుతూ ఆమె మీడియా ముందుకు వచ్చారు. వీలైక్ మేకప్ అండ్ హెయిర్ అకాడమి డైరెక్టర్‌గా బ్యూటీ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ రంగంలోకి అడుగుపెట్టారు. తాజాగా ఈ సంస్థ హైదరాబాద్ యూసుఫ్ గూడలో తన బ్రాంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ముమైత్ ఖాన్ మాట్లాడుతూ.. బ్యూటీ పరిశ్రమపై మక్కువ ఉన్న వారిని ప్రోత్సహించేందుకు ఈ సంస్థను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ రంగంపై అవగాహన కల్పించడంతో పాటు బ్రైడల్ అండ్ హెయిర్ మేకప్ లో శిక్షణ ఇవ్వబోతున్నామని, విద్యార్థులను ప్రపంచ స్థాయిలో ట్రైయిన్డ్ స్పెషలిస్ట్‌లుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ముమైత్ ఖాన్ తెలిపారు. తమ సంస్థ బ్రైడల్, మేకప్, హెయిర్ స్టైలింగ్‌తో పాటు కాస్మోటాలజీ, స్కిన్ కేర్, వెల్‌నెస్‌లో నైపుణ్యం పెంచేందుకు కృషి చేయబోతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంస్థ కో ఫౌండర్ కెయిత్ జావెద్, ఆర్టిస్టులు జ్యోతి, అక్సా ఖాన్, సింగర్ రోల్ రైడా, డాన్స్ మాస్టర్ జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.